వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 157 విశాఖపట్నం, 01 ఏప్రియల్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 'జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష'కు అత్యంత ప్రాధాన్యం



తాడేపల్లి: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద స్థాయిలో సర్వే చేపట్టడం లేదని.. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరూ టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు.

ఇది ఇప్పటివారికే కాకుండా భవిష్యత్తు తరాలవారికీ కూడా చాలా ఉపయోగమని సీఎం పేర్కొన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు సర్వే ప్రక్రియను పూర్తిచేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

జాప్యానికి తావు లేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలను తెప్పించుకోవాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూశాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2వేల గ్రామాల్లో సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చాలావరకు పత్రాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు. మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనితోపాటు అన్ని రకాలుగా సర్వే ప్రక్రియ పూర్తిచేయాలన్న సీఎం.. అవసరమైనంతమేర రోవర్లను ఆర్డర్ చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రక్రియ పూర్తవుతుందని సీఎం అన్నారు.

అలాగే ప్రతి గ్రామ సచివాలయంలో సర్వేకోసం పరికరాలు ఉండాలన్న సీఎం.. రోవర్ తరహా... పరికరాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. దీనివల్ల సర్వేయర్ పూర్తిస్థాయిలో తన పనిని పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాలపై ఆలోచనలు చేయాలని సీఎం పేర్కొన్నారు. సర్వే పూర్తైన తర్వాత సరిహద్దులు వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్లను సిద్ధంచేశామని అధికారులు తెలిపారు. రోజుకు 50 వేల సర్వే రాళ్ల చొప్పున సరఫరా చేసేందుకు ప్రణాళిక వేసుకున్నామని అధికారులు తెలిపారు.

తర్వాత దశల్లో జరిగే సర్వే ప్రక్రియ కోసం రాళ్ల కొరత రాకుండా ముందస్తుగానే సన్నాహాలు చేసుకోవాలని సీఎం సూచించారు. మున్సిపల్ ప్రాంతాల్లో చేయాల్సిన సర్వేకోసం సన్నాహాలు చేసుకుంటున్నామని మున్సిపల్ శాఖ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి డేటా క్రోడీకరణ జరుగుతుందన్నారు. నిర్దేశించుకున్న టైం లైన్స్ ప్రకారం కచ్చితంగా సర్వే ప్రాంతాల్లో పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. ఏప్రిల్ మూడో వారం నాటికి 300 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తవుతుందన్న పంచాయతీరాజ్ అధికారులు..

(మిగతా 2లో)

## మంచి సమాజానికి విద్యార్థి దశ కీలకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ భాధ్యత వహించాలని, విద్యార్థులను బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చదిద్ది మంచి సమాజ నిర్మాణానికి కృషిచేయాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బి.కృష్ణ తెలిపారు. శుక్రవారం డి.ఆర్.డి.ఎ. కార్యాలయ సమావేశమందిరంలో ఔషధ డిమాండ్ తగ్గింపు కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక కింద మాదకద్రవ్యాల వ్యసనం మరియు ఇతర సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారులతో ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బి.కృష్ణ మాట్లాడుతూ నేడు సాంకేతికంగా యువత ముందున్నారని, విద్యార్థులకు కాలసిన సమస్తసమాచారం అందుబాటులో ఉంటుందని దానిని సక్రమంగా వినియోగించుకొని చదువులో రాణించేలా ప్రోత్సహించాలని తెలిపారు. విదేశీ సంస్కృతి దిగుమతిలో భాగంగా కొన్ని చెడు అలవాట్లను యువత అనుకరిస్తున్నారని దానిని మానుకోవాలని హితవుపలికారు. ప్రస్తుతం యువత మత్తులకు బానిసలవుతున్నారని, మత్తుపదార్ధాలు అమ్మేవారు చిన్నపిల్లలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారని కావున తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల మరింత బాద్యత తీసుకోవాలని తెలిపారు. మత్తు పదార్థాల వ్యాపారులపై చర్యలు తీసుకొని, వారికి మరింత కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందన్నారు. మత్తుమందులను అరికట్టడం సమాజంలోని అందరి బాద్యత అని తెలిపారు. ప్రతి పాఠశాల, కాలేజీలలో మత్తుపదార్ధాలపై అవగాహన కార్యక్రమాలు తప్పని సరిగా ఏర్పాటుచేసే విధంగా ఆదేశాలు జారీచేయాలన్నారు.

రాష్ట్రస్థాయి సమన్వయ ఏజెన్సీ ముఖ్య నిర్వాహకురాలు ఉమారాజ్ మాట్లాడుతూ డగ్స్ అలవాట్లను తొలిదశలోనే నివారించాలన్నారు. తొలుత సరదాగా ప్రారంభించిన అలవాట్లు వ్యసనంగా మారుతాయని తెలిపారు. మారకద్రవ్యాలకు అలవాటుపడిన వారు దాని నుండి బయటపడుటకు అవసరమైన చికిత్స ఉందని, చికిత్సతో పాటు కుటుంబ సభ్యుల సహకారం కూడా అవసరమని తెలిపారు. మత్తు మందుల వ్యసనం చికిత్స కలిగిన వ్యాధి అని, దీనిని అలసత్వం చేస్తే తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని తెలిపారు. మత్తుమందులు సరఫరా తీవ్రవాదానికి దారితీస్తుందని, జాతీయ సమస్యగా మారుతుందన్నారు. మత్తుమందుల మానాలనకునే వారు జాతీయ టోల్ ఫ్రీ నెంబరు 14446 ద్వారా డ్రగ్ డి-అడిక్షన్ సంబంధించిన సమాచారం, సహాయం పొందవచ్చునని తెలియజేసారు.

విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జె. మాధవి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడకుండా వారిని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రాయింగు వంటి సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టేలా చూడాలన్నారు. పాఠశాలలలో కమిటీలు ఏర్పాటుచేసి విద్యార్థులకు మత్తుపదార్ధాలు కలిగించే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, వారు ఒంటరి తనానికి లోనుకాకుండా కాపాడుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డ్రగ్ డి-అడిక్షన్ మరియు ఇతర సంబంధిత సమస్యలపై అదికారులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఒ. పి. శ్రీరామ్మూర్తి, ఐ.సి.డి.ఎస్. నోడల్ అధికారి ఎం .శశికళ, పోలీసు,ఎక్సైజ్, కార్మికశాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ అదికారులు, గ్రీన్ వేళి ఫౌండేషన్ ప్రతినిదులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొబైల్ ఎయిర్ పొల్యూషన్ మోనిటరింగ్ వసతులు ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం మీటిరాలజీ,ఓషనోగ్రఫీ విభాగానికి నూతనంగా డిఎస్‌టి నిధులతో మొబైల్ ఎయిర్ పొల్యూషన్ మోనిటరింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేసారు. డిఎస్‌టి ఫిస్ట్ కార్యక్రమంలో భాగంగా రూ 50 లక్షలతో దీనిని సమకూర్చారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం విభాగం వద్ద మొబైల్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నగరంలోని విభిన్న ప్రాంతాలలో వాయుకాలుష్యాన్ని గణించడానికి ఈ పరికరాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. విభాగ విద్యార్థులు, పరిశోధకులు విశాఖ నగరంలోని నిర్దిష్ట ప్రాంతాలలో ఈ మొబైల్ వాహనాన్ని తీసుకువెళ్లి ప్రతీ నిమిషం, ప్రతీ రోజు వాయుకాలుష్యాన్ని గుర్తించడానికి, సేకరించిన సమాచారం అధారంగా విశ్లేషణ చేయడం, ఖచ్చితమైన ఫలితాలను అందించడం సాధ్యపడుతుందన్నారు. విభాగంలో అధునాతన వసతులు, నిష్ణాతులైన ఆచార్యులు ఉన్నారని వీరి మార్గదర్శకంలో విద్యార్థులు పనిచేస్తారన్నారు.

**డ్రోన్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభిస్తున్నాము**

ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉపయుక్తగా ఈ నెలలో డ్రోన్ టెక్నాలజీ, తయారీ, వినియోగంపై శిక్షణ అందించే కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. హెలీపాడ్ గ్రౌండ్‌లో విద్యార్థులకు అవసరమైన శిక్షణ అందించడానికి వినియోగిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీ కేంద్రం భాగస్వామ్యాన్ని స్వీకరిస్తూ భూమి పైభాగం నుంచి నిర్ణీత ఎత్తులో కూడా వాయుకాలుష్య ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా మీటిరాలజీ విభాగం ఆలోచన చేయాలన్నారు.

మెరుగైన ఉపాధి అవకాశాలు లభించాయి....

ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో 70 శాతం మందికిపైగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఒక్కో విద్యార్థికి రెండు కంటే అధికంగా ఉద్యోగాలు సాధించారన్నారు. ఎలక్ట్రిక్, ఇనుస్ట్రుమెంటేషన్, కెమికల్ విభాగాల విద్యార్థులకు అత్యధిక డిమాండ్ ఏర్పడిందన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ డిఎస్‌టి సహకారంతో ఏర్పాటు చేసిన మోనిటరింగ్ వాహనంతో విభిన్న అంశాలను అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, విభాగాధిపతి ఆచార్య పి.సునీత, సి.వి నాయుడు, విశ్రాంత ఆచార్యులు ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, ప్రసాద్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సెల్ బలోపేతానికి అధికారులందరూ కృషి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గిరిజన సెల్ బలోపేతం చేసి రోగులకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖా మరియు జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ తో విజయవాడ లో క్యాంపు కార్యాలయం నుండి గిరిజన సెల్ కు సంబంధించి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల.రజని మాట్లాడుతూ గిరిజన సెల్ ను బలోపేతం చేసి రోగులకు సేవలను మరింత బలోపేతం చేయాలన్నారు. పాడేరు, అరుకు లో కొత్తగా బ్లడ్ బ్యాంక్ లు నిర్మించాలని ఆదేశించారు. కెజిహెచ్ లో NICUను అభివృద్ధి చేసి, అదనపు SNCUను నిర్మించాలన్నారు.

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ గిరిజన సెల్ కు ఖరీదైన మందులను కొనుగోలుకు, కాంట్రాస్ట్ స్కాన్ చేయడానికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. గిరిజన సెల్ మరియు గిరిజన రోగుల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా అంబులెన్సు ల సంఖ్యను పెంచాలన్నారు. అరుదైన రక్త నమూనాలకు సంబంధించిన సమస్యలను మంత్రికి వివరించారు.

ఈ కాన్ఫరెన్సులో జిల్లా నుండి కింగ్ జార్జ్ ఆసుపత్రి

(మిగతా 2లో)

## ఎస్సీ గురుకులాల్లో సీట్ల కోసం పెరుగుతున్న డిమాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ గురుకులాల్లో విద్యార్థులు అన్ని స్థాయిల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుండటంతో గురుకులం సీట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. విద్యార్థుల నుంచి వస్తున్న ఈ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అదనపు సీట్ల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు.

శుక్రవారం అనకాపల్లి జిల్లాలోని కొక్కిరాపల్లి, నక్కపల్లి గ్రామాల్లో ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగానే అక్కడి విద్యార్థులతో ముచ్చటించి వారి ప్రతిభా పాటవాలను పరీక్షించారు. కంప్యూటర్ ల్యాబ్, వంటశాల, తరగతి గదులతో పాటుగా వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి గురుకులాల్లో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. కొక్కిరాపల్లి గురుకులంలో విద్యార్థినులతో ముచ్చటించి వివిధ పాఠ్యంశాల నుంచి ప్రశ్నలు వేసారు. మంత్రి వారితో పాటు కలిసి భోంచేసారు. ఈ నేపథ్యంలోనే నాగార్జున మాట్లాడుతూ, పిల్లల తల్లిదండ్రుల కంటే మిన్నగా వారి సంక్షేమం గురించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని, వారికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. సీఎం జగన్ తీసుకున్న చర్యల ఫలితంగానే ఎస్సీ గురుకులాలలోని సీట్లకు గత ఏడాది విపరీతమైన పోటీ ఏర్పడిందని తెలిపారు. గతంలో ఎస్సీ గురుకులాల్లో సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోతుండేవని చెప్పారు. అయితే దీని భిన్నంగా గత ఏడాది అన్ని సీట్లు భర్తీ కావడంతో అదనపు సీట్ల కోసం ప్రతిపాదనలు పంపాల్సి వచ్చిందని వివరించారు. ఎస్సీ గురుకులాలు, ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు పథకంలోకి తీసుకురావడంతో వీటి రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని అభిప్రాయపడ్డారు. ఎస్సీ విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సకల సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలోనే

(మిగతా 2లో)

## కాలుష్య నియంత్రణకు అందరి సహకారము అవసరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాలుష్య నియంత్రణకు అందరి సహకారం అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్ర మండలి, జీవీఎంసీ సంయుక్తంగా నేషనల్ క్లీన్ హెయిర్ ప్రోగ్రాం పై హోటల్ దాస్పల్లా లో ఏర్పాటు చేసిన వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణకు అందరి సహకారం అవసరమని, నగరంలో పలు పరిశ్రమలు, విపరీతంగా పెరిగిన వాహనాల తోపాటు వాయు, శబ్ద కాలుష్యం పెరుగుతుందన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఖళీ ప్రాంతాలలో చెట్లు పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిశ్రమల నుండి వచ్చే వాయు కాలుష్యం నియంత్రణకు ఆయా సంస్థల యాజమాన్యం కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా నా వంతు బాధ్యతగా వారంలో ఒక్కరోజు తమ సొంత వాహనాన్ని వదిలి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించడం జరుగుతుందని, జీవీఎంసీ యంత్రాంగం ప్రతి సోమవారం తమ సొంత వాహనాలను వదిలి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతి ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థ యాజమాన్యాలు వారి సిబ్బంది తోపాటు వారు కూడా వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా ఉపయోగించడం వలన కాలుష్యాన్ని కొంతమేర తగ్గించవచ్చని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ ఎంతో కృషి చేస్తుందని నగరంలో పార్కుల ఏర్పాటు, రోడ్డు మార్గంలో మొక్కల పెంపకం, కాలుష్య నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాలుష్య నియంత్రణకు విశేష కృషి చేస్తున్నారని, ప్లాస్టిక్ నియంత్రణ, తీర ప్రాంతం వెంబడి మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం తదితర

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### 'జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష'కు అత్యంత ప్రాధాన్యం

డిసెంబరులోగా మొత్తం అన్ని గ్రామాల్లో ఈ సర్వే పూర్తి చేసేదిశగా లక్ష్యాలను పెట్టుకున్నామని సీఎంకు వివరించారు.

### గిరిజన సెల్ బలోపేతానికి అధికారులందరూ కృషి చేయాలి

సూపరింటెండెంట్ డా. పి. అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జగదీశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా. రమేష్ కిషోర్ , వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్సీ గురుకులాల్లో సీట్ల కోసం పెరుగుతున్న డిమాండ్

పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో 100% ఫలితాలు సాధించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఈ పరిస్థితుల్లోనే గురుకులాల్లో విద్యార్థులు అందరూ అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణలైయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులదేనని నాగార్జున స్పష్టం చేసారు. విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించనప్పుడు ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు ట్యూషన్లు పెట్టించి వారు పాస్ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా సంబంధిత సంబంధిత సబ్జెక్టులను బోధించే టీచర్లదేనని పేర్కొన్నారు. వంద శాతం ఫలితాల సాధనలో భాగంగా టీచర్లకు కూడా ప్రత్యేక శిక్షణలు ఇప్పించనున్నామని తెలిపారు. దీంతో పాటుగా గురుకులాల్లో టైమ్ టేబుల్ ను మార్చడం జరిగిందని, విద్యార్థులకు వారాంతపు పరీక్షలను పెట్టి వారు సాధించిన మార్కుల ఆధారంగా అవసరమైన వారికి ప్రత్యేక క్లాసులను నిర్వహించడం జరుగుతుందని నాగార్జున వివరించారు. కాగా కొక్కిరాపల్లి పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి వాతావరణమే ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగానే ప్రిన్సిపాల్ ఆర్.వి. కృష్ణతారను అభినందించారు. గురుకులానికి చెందిన పదోతరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లను నాగార్జున పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డీసీఓ రూపావతి తో పాటుగా స్థానిక ప్రజాప్రతినిధులతో పాటుగా సాంఘిక సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

### కాలుష్య నియంత్రణకు అందరి సహకారము అవసరం

పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కాలుష్య నియంత్రణ అనేది ఏ ఒక్కరితో సాధ్యం కాదని అందుకు అందరిలో సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టి సి రాజరత్నం, కృష్ణ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నాగార్జున, శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం సంబంధించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

#### అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు వ్యవహారంలో

## ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్పందించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి : ఏకపక్షంగా దురుద్దేశంతో అనకాపల్లి పట్టణం నుంచి తరలిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వ్యవహారంలో తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజకీయ పక్షాలు తక్షణం స్పందించాలని ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజల సొమ్ముతో జీతభత్యాలు, పెన్షన్లు, సదుపాయాలు పొందుతున్నారని, ఆర్టీఐ చట్టం సెక్షన్ 2 (హెచ్) (డి) (2) ప్రకారం ప్రభుత్వం నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారు కాబట్టి వారు జీవించినంత కాలం నియోజకవర్గ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందేనన్నారు. మాజీలమని తమకు సంబంధం లేదంటే ప్రజలు ఉపేక్షించరని ఆయన స్పష్టం చేశారు. ఇదే విధానం తాజా ఎంపీ, ఎమ్మెల్యేలకు వర్తిస్తుందన్నారు. కాబట్టి మాజీ ఎమ్మెల్యేలు దాడి వీరభద్రరరావు, కొణతాల రామకృష్ణ, గంటా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యనారాయణ, తాజా ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్, మాజీ లోక్‌సభ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తాజా లోక్‌సభ సభ్యురాలు బి.వి.సత్యవతిలు త్వరితగతిన స్పందించి కార్యాలయ తరలింపును నిరోధించాలని ఆయన కోరారు.

అనకాపల్లి పట్టణంలో 167 ఏళ్లుగా సేవలందిస్తూ ఏటా రూ. 40 కోట్ల ఆదాయం సమకూర్చుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏకపక్షంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రమాదాలకు నిలయమైన కశింకోట మండలం ఎ.ఎం.ఎ.ఎల్.కళాశాల జంక్షన్ ఎన్.హెచ్.-16 ఏరియాకు తరలిస్తుండడం విచాకరమన్నారు. రూ. 30 కోట్ల విలువైన స్థలం, శాశ్వత భవనం ఉండి కూడా ఉద్దేశపూర్వకంగా 2019 ఆగస్టులో నెలకు రూ. 48,600 చొప్పున అద్దె భవనంలోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్చారని, నాటి నుంచి 2023 మార్చి నాటికి రూ. 21.38 లక్షలు అద్దె చెల్లించారన్నారు. ఈ మొత్తంతో శిథిలావస్థకు చేరిన శాశ్వత భవనం మెరుగుపడేదన్నారు. శిథిలావస్థ భవన నిర్మాణానికి నాలుగేళ్లుగా అధికార యంత్రాంగం కనీస చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్దేశపూర్వకంగా మరొక అద్దె భవనంలోకి అదీ పట్టణ శివారుకు మార్చడంలో ఆంతర్యం అంతుచిక్కడం లేదన్నారు. అధికార యంత్రాంగం రాక ... పోక జరుగుతుంది ... పదవులు వస్తూ ... పోతూ ఉంటాయి, అయితే ఇక్కడి ప్రజలు మాత్రం శాశ్వతమన్న విషయాన్ని గ్రహించి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు త్వరితగతిన స్పందించాలన్నారు. పట్టణంలో సకల సౌకర్యాలతో భవనాలు లేవంటూ ... ప్రభుత్వాన్ని 'స్థానిక' అధికారులు తప్పుదోవ పట్టించి కార్యాలయ తరలింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టారని కాండ్రేగుల వెంకటరమణ ఆరోపించారు. పరిపాలనా సౌలభ్యం కోసం కార్యాలయం తరలింపును వ్యతిరేకించడం లేదని, అయితే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, ఆ ప్రకటనలో కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు.

## 15ఏళ్ల కాలం నాటి తమ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అలజంగి జోగారావు కి కృతజ్ఞతలు తెలుపుకున్న పార్వతీపురం ఎస్.ఎన్.పి కాలనీ ప్రజలుపార్వతీపురం పురపాలక సంఘం, 20వ వార్డుకు చెందిన సుందర నారాయణ పురం కాలనీ ప్రజలు గత 15 ఏళ్లుగా తమ నివాసాల ముందు సీసీ కాలువలు రోడ్డు నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించమని ఎంత మందిని వేడుకున్నా ఫలితం లేకపోయింది అని అలాంటిది తమ ప్రియతమ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నాయకత్వములో తమకు న్యాయం చేకూరుతుంది.

తమ సుదీర్ఘకాలం నాటి సమస్యలకు పరిష్కారం లభిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అభివృద్ధి పనులను పరిశీలించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.శుక్రవారం మధ్యాహ్నం ఈ అభివృద్ధి పనుల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల తాను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన సమయంలో ఇక్కడ గల సమస్యను నా దృష్టికి మీరంతా తీసుకు రావడం జరిగింది అని ఆనాడు మీకు ఇచ్చిన మాట ప్రకారం అనతికాలంలోనే సీసీ కాలువలు, రోడ్డు నిర్మాణం చేపట్టి మీకు ఇచ్చిన మాటను నెరవేర్చడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలుపుతూ మీరు అంతా సంతోషమే కదా అని అడగగా తామంతా చాలా సంతోషంగా ఉన్నామని మీ ద్వారా సీఎం వైయస్ జగన్ కి కూడా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు పురపాలక సంఘం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డా. ఎస్. బి. బాగ్చి, ఐ.పి.ఎస్., వారి ఆదేశాల మేరకు ఇన్ చార్జ్ ఎస్.పి. శ్రీ కె కుమార్ గారి ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు మూడు బృందాములుగా ఏర్పడి రాజమహేంద్రవరం యూనిట్ పరిధిలోని మహిళలు/బాలికలు /బాలురు/ వికలాంగులు/ సీనియర్ సిటిజన్లు/మత్తుపదార్థాలకు బానిసలు/బిచ్చగాళ్లు/ట్రాఫికింగ్ వ్యక్తుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు /గృహాలకు సంబంధించి తూర్పు గోదావరి జిల్లాలోని దేవరాపల్లి మండలంలోని గొల్లగూడెంలోని భారతి వికలాంగుల సేవా సమితి సొసైటీ (స్పెషల్ చిల్డ్రన్ హోమ్), భాస్కర్ సంక్షేమ సంఘం (వృద్ధాశ్రమం)ను, కాకినాడ జిల్లాలోని కాకినాడ పట్టణంలోని అశోకనగర్ లోని శిశు గృహ (పురిటిలోనే విడిచిపెట్టిన పిల్లలకు తాత్కాలిక ఆశ్రయం) ను మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం మండలంలోని ఈదరపల్లి గ్రామంలోని హరి మనోవికాస కేంద్రం (శ్రీ వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ)లను తనిఖీ చేసి, సదరు పునరావాస కేంద్రాలు /గృహాలలో గల మౌలిక వసతులు, త్రాగు నీటి లభ్యత, పరిసరాల పరిశుభ్రత మరియు సదరు పునరావాస కేంద్రాలకు విడుదల కాబడిన నిధుల వినియోగం మొదలగు అంశములపై తనిఖీలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించబోతున్నట్లు ఇన్ చార్జ్ ఎస్.పి. కె కుమార్ తెలియచేశారు. ఈ తనిఖీలలో డి.ఎస్.పి పి ముత్యాలనాయుడు, కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, రమేష్, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, తహశీల్దార్ విజయ కుమార్, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ మరియు హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్స్ లోవకుమార్, ఈశ్వర్, వలీ, వీరబాబు, కిషోర్ పాల్గొన్నారు

## నేటి నుంచి ఏపీపీఎస్సీ పరీక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆయుష్ విభాగంలో మెడికల్ ఆఫీసర్లు, జూనియర్ లెక్చరర్స్/అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల నియామకానికి సంబంధించి ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఏపీపీఎస్సీ అధ్వర్యంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి తెలిపారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్షల నేపథ్యంలో వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల పరిధిలో చేయాల్సిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆయుష్ విభాగంలో చేపట్టే మెడికల్ ఆఫీసర్లు, లెక్చరర్స్/అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి సంబంధించి ఒకటో తారీఖు నుంచి మూడో తారీఖు వరకు రెండు పూటలా పరీక్షలు జరుగుతాయని సుమారు 1283 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని డి.ఆర్.ఓ. వివరించారు. అలాగే రెవెన్యూ విభాగంలో చేపట్టే జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ ఆపరేటర్ల నియామకానికి సంబంధించి ఏప్రిల్ నాలుగో తేదీన రెండు పూటలా పరీక్ష ఉంటుందని 1250 మంది హాజరు కానున్నారని వెల్లడించారు.

సమావేశంలో ఏపీపీఎస్సీ సహాయక కార్యదర్శి బి.సి.హెచ్.ఎన్. కుమార్ రాజు, ఎస్వో ఎస్. ప్రతాప్ కుమార్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి చిన్న పిల్లల వార్డుకు 22 లక్షలతో పరికరాలను అందజేసిన కోరమాండల్




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్-కాకినాడ.. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి చిన్నపిల్లల వార్డుకు రూ. 22 లక్షలతో బేబీ వార్మర్లు, ఫోటో థెరపీ యూనిట్లు, ఎయిర్ కంప్రెషర్లు, వాక్యూమ్ పంపులు తదితరాలను సమకూర్చింది. దీనికి సంబంధించి శుక్రవారం జీజీహెచ్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హేమలతకు కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూట్రియంట్ బిజినెస్) శంకర సుబ్రమణియన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి జీజీహెచ్ పీడియాట్రిక్ హెచ్వోడీ డా. ఎంఎస్ రాజు అధ్యక్షత వహించగా, కార్యక్రమాన్ని ఉద్దేశించి శంకర సుబ్రహ్మణియన్ మాట్లాడుతూ పదేళ్లుగా చిన్నపిల్లల ప్రాణాలను కాపాడటంలోనూ, వారి ఆరోగ్యాన్ని సంరక్షించడంలో, పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించడంలో తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఇది తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జీజీహెచ్ యంత్రాంగం సమన్వయంతో గత పదేళ్లుగా ఎంతో మంది పసిపిల్లల ప్రాణాలు కాపాడగలిగామని ... ఇలాంటి బృహత్తర కార్యక్రమంలో తమకు అవకాశం కల్పించినందుకు కోరమాండల్.. జిల్లా పాలనా యంత్రాంగానికి, జీజీహెచ్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. హేమలత మాట్లాడుతూ కోరమాండల్ ఇంటర్నేషనల్ సహాయంతో శిశుమరణాల రేటును గణనీయంగా తగ్గించగలిగామని అందుకు పేద, మధ్యతరగతి ప్రజలు, జీజీహెచ్ తరఫున కోరమాండల్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ పీడియాట్రిక్ హెచ్వోడీ ఎంఎస్ రాజు, రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డి.ఎస్.వి.ఎల్.నరసింహం, సీపీవో పి.త్రినాథ్, కోరమాండల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమీర్ అల్వీ, కోరమాండల్ యూనిట్ హెడ్ సీహెచ్ శ్రీనివాసరావు, జీఎంహెచ్ఆర్ పద్మనాభం, జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది, కోరమాండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తడి పొడి చెత్త లపై అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ సునీత



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు పరిధి 6వ సచివాలయం, ఆపరేషన్ కాలనీ లో డ్రై డే ఫ్రైడే సందర్భంగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక ప్రజలకు మలేరియా డెంగ్యూ వ్యాదుల నివారణ కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంట్లో తడి చెత్త పొడి చెత్త వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు అందించాలని, అలాగే డ్రై డే పాటించి నీటి ట్యాంకులు శుభ్రపరిచి, నీటి నిల్వలు లేకుండా ఉంచాలని అన్నారు. అలాగనే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నివారణకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ మలేరియా ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మలేరియా సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 01-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : శు. ఏకాదశి తె. 03.59
నక్షత్రం : ఆశ్లేష తె. 04.40
వర్జ్యం : సా. 04.15 ల 06.10




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### గంగవరం పోర్ట్ గేట్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీతాలు పెంచమని గత కొద్ది రోజులగా ఆందోళన చేస్తున్న కార్మికులు... లేబర్ కమీషనర్ కి వినతి పత్రం ఇచ్చిన కార్మికులు... ఈ నేపథ్యంలో ఒక కార్మికుడ్ని తొలగించిన యాజమాన్యం... మధ్యాహ్నం పోర్ట్ గేట్ వద్ద పేర్ల ధనరాజు అనే కార్మికుడు ఒంటి పై కిరోసిన్ వేసుకొని ఆత్మహత్యయత్నం.

## ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనకు 52 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీత జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ సేవలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పెన్షన్ తదితర అంశాలపై మొత్తం 52 అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలని డీఆర్వో శ్రీధర్‌రెడ్డి.. వివిధ శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల పిల్లలకు సువర్ణావకాశం.. జీ తెలుగు డ్రామా జూనియర్స్ ఆడిషన్స్ ఏప్రిల్ 02న, మన విశాఖపట్నంలో!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు ఇప్పుడు డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 6 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 5 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్లో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు ప్రతిభగల గాయనీ గాయకులనూ ఆడిషన్స్కి ఆహ్వానిస్తోంది. - డ్రామా జూనియర్స్ సీజన్ 6 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులతో పాటు సంగీతంపై మక్కువ గల వారికీ ఇదే చక్కని అవకాశం.

3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లలకు నటనపై ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు సింగింగ్ షో కోసం ఆన్లైన్ ఆడిషన్స్ నిర్వహించనుంది. గాయకులుగా మారాలని కలలు కనే అన్నివయస్సుల వారికీ అద్భుత అవకాశం అందిస్తోంది మీ జీ తెలుగు. ఏప్రిల్ 02న రాయల్ ఫోర్ట్ హోటల్, జి.వి.ఎం.సి. ఎదురుగా, అసిల్ మెట్ట జంక్షన్, రామ్ నగర్, విశాఖపట్నం నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించబడతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 9154984009 నెంబరికి కాల్ చేయవచ్చు.

## దహనం సినిమా విజయోత్సవ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి వాస్తవుడు అయినా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెతకంశెట్టి సతీష్ కుమార్ సమర్పణలో వచ్చిన దహనం చిత్రం శుక్రవారం స్థానిక సత్యనారాయణ థియేటర్లో విడుదలైన సందర్భంగా చూసిన సినీ ప్రేక్షకులు మాట్లాడుతూ దహనం చిత్రం హీరోలు ఓం ఆదిత్య, శాంతి చంద్ర, ముఖ్యంగా నటి నటులు ఎఫ్ఎం బాబాయ్ సినిమాలో ప్రత్యేక పాత్ర దేవదాయశాఖ అధికారిగా నటించిన మళ్ళ సురేంద్ర కు, అనకాపల్లి కళాకారులకి అవకాశం కల్పించిన దర్శకుడు మూర్తి సాయికి సురేంద్ర మిత్ర బృందం ధన్యవాదాలు తెలియజేశారు. నటులుచాలా అద్భుతంగా నటించారని మంచి సందేశాత్మక చిత్రం ఇలాంటి చిత్రాలను ప్రజలందరూ ఆదరించాలని కోరారు

ఈ కార్యక్రమంలోపోలరపు త్రినాథ్, పాలమరశెట్టి చందు, యల్లపు శ్రీనివాసరావు, దాడి జగన్, పిట్ల రాజు, గోల్డ్ వాసు, ఆకుల నానాజీ, బెల్లాన శీను, ఎస్. భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్, వేగి కృష్ణ, కర్రి నాయుడు, అధిక సంఖ్యలో సినీ ప్రేక్షకులు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు



**విజయనగరం:** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కనింగ్ కేంద్రాల పై చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రమణ కుమారి స్పష్టం చేశారు. శుక్రవారం తన ఛాంబర్ లో జిల్లా స్థాయి అడ్వజరి కమిటీ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 అమలుపై నియమించిన జిల్లా స్థాయి మరియు ఉప జిల్లా స్థాయి అడ్వయజరి కమిటీ సమావేశము నిర్వహించారు. గర్భస్థ పిండ పరిస్థితి,వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు వినియోగించవలసినయంత్రాలను లింగ నిర్ధారణకు ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వం నిర్దేశించిన చట్టాన్ని తప్పక అమలు చేస్తామని కమిటీ సభ్యులు చెప్పారు, ఆడపిల్ల పుట్టుకలు తక్కువగా నున్న మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం , ప్రొగ్రామ్ అధికారులకు స్కానింగ్ సెంటర్ లను విధిగా పర్యవేక్షించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి ఆదేశించారు. ప్రతి స్కాన్ సెంటర్ లో టారిఫ్ బోర్డ్ లను విదిగా ప్రదర్శించాలని ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి చట్టం పై సహేలి, సఖి గ్రూప్ ల ద్వారా ప్రజలలో విస్తృత మైన ప్రచారం చేయాలని తెలియజేశారు.


సంతానోత్పత్తి కోసం ఏ ఆసుపత్రి వారు అయిన నమోదు చేసుకోకుండా ఏఆర్టీ పరీక్షలు జరిపినట్లైనా తగు చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ అనుసరించి 31.03.2023 తేదీ లోపుగా జిల్లా లో ఉన్నటువంటి అన్నీ నర్సింగ్ హొమ్లు/ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, క్లినిక్లు, డెంటల్ క్లినిక్లు, ఫిజియోథెరఫీ క్లినిక్లు విదిగా జిల్లా రిజిస్ట్రేషన్ ఆన్లైన్లో www.clinicalesttact.ap.gov.in అప్లోడు చేసుకోవాలని జిల్లా అడ్వయిజరీ కమిటీ మీటింగ్లో తెలియచేసారు. దీనిపై గతంలో పలు ధఫాలుగా పత్రిక ప్రకటన ఇవ్వటం జరిగినది. స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు www.pcpndt.ap.gov.in నందు అప్లోడు చేసుకోవలేనని తెలియజేసారు . ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోని యెడల చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

చట్టబద్ద గర్భస్రావములు కమిటీ మీటింగ్ లో ఏ ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులనందు గర్భస్రావములు చేయవలేనన్న చట్టం ప్రకారం నమోదు చేసుకొని ఉండవలెను. లేనిచో ఆ యాక్ట్ ప్రకారం చట్ట రీత్యా తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

ఈ కార్యక్రమం లో ఉప జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి, జిల్లా టీకా అధియాకారి, ఘోష ఆసుపత్రి నుండి జిల్లా స్త్రీ వైద్య నిపుణులు, పిల్లల వైద్యనిపుణులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుండి రేడియోలాజిస్ట్, పేతలజిస్ట్, మరియు ఐ.ఎం.ఏ ప్రసిడెంట్, నేచర స్వచ్ఛంద సంస్థ వారు, డెమో సెక్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజధాని రైతులకు మద్దతిస్తే దాడి చేస్తారా?: పవన్ కల్యాణ్



ఉద్ధండరాయునిపాలెం వద్ద బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కారుపై దాడి జరగడం పట్ల జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. రాజధాని రైతులకు మద్దతిస్తే దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. బీజేపీ నేత సత్యకుమార్ పై దాడి సరికాదని తెలిపారు. ఈ దాడి ఘటనను బీజేపీ జాతీయ నాయకత్వం తీవ్రంగా పరిగణించాలని సూచించారు. దాడి ఘటనపై కేంద్రం సమగ్ర విచారణ చేపట్టాలని పవన్ తెలిపారు. వైసీపీ దౌర్జన్యాలను కేంద్రం దృష్టికి తీసుకెళతామని స్పష్టం చేశారు.

# మన్యంబంద్ జయప్రదం




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర రాష్ట్రం లో గల ఏజెన్సీ ప్రాంతాలు ఐక్యంగా చేపట్టిన బంద్ జయప్రదం గా జరిగింది తద్వారా ఏకపక్ష నిర్ణయం తీసుకొన్న పాలక పక్షానికి కనువిప్పు కావాలని బోయ వాల్మీకి భెంతు ఒరియా కులస్థులను గిరిజన తెగలో కలపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని గిరిజన ప్రాంతాల్లో 100% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం.. మరియు ప్రజాసంఘాల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మన్యం బంద్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో గల ఉద్యోగులు ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటిర్లు, యువత, నిరుద్యోగులు అందరూ బంద్ లో పాల్గొని గిరిజనుల ఐక్యత ను, చాటారూ ఎందుకంటే ఈ ఒంటెద్దు పోకడ వల్ల అసలైన గిరిజనులకు అన్యాయం జరుగుతుందని శనివారం మన గిరిజన బతుకులు బ్రిటిష్ పాలకులచేతుల్లో వందల సంవత్సరాలు మగ్గినట్లు అగ్రవర్ణాల చేతుల్లో మనం మగ్గాలి,మన మనుగడకే ప్రశ్నార్థకం కానుంది. మన రిజర్వేషన్ రేపటి తరం పూర్తిగా కోల్పోయే ప్రమాదం పొంచి వుంది.

కాబట్టి ఇప్పటికే ఆలస్యం అయింది మన హక్కుల సాధన కై ఉద్యమిదాం మన హక్కులు సాధించుకుందాం అని నినాదాలు చేశారు.

పోరాడితే తప్ప మన హక్కులు చట్టాలు సాదించుకోలేము అన్న అంబేద్కర్ మాటలు నిజం చేద్దాం అని అసెంబ్లీలో తీర్మానించిన తీర్మానాన్ని ఉపసహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాల్ని ఇంకా తీవ్రతం చేస్తామని అనేక గిరిజన సంఘాలు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ బందు ఎటువంటి అవాచనీ య సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ సిబ్బంది మరియు జీడీ బాబు గారు సిఐ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి బందు ప్రశాంతంగా జరిగేటట్లు చూశారు ఈ బందుకు అనేక గిరిజన సంఘాలు వర్తక సంఘాలు ప్రజలు పూర్తిగా మద్దతిచ్చారు.

## మణి భూషణ్ దర్శకత్వం లో " అలివేణి ఆణిముత్యమా " లఘు చిత్రం టైటిల్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు డిజిటల్ వీడియోస్ వారి సంయుక్త నిర్మాణం లో రాబ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి రచన దర్శకత్వంలో త్వరలో షూటింగ్ జరగబోయే " అలివేణి ఆణిముత్యమా " లఘు చిత్రం టైటిల్ ఆవిష్కరణ ఈరోజు స్థానిక అడ్మిన్ ఆఫీస్ లో శ్రీరామ నవమి సందర్భంగా అంగరంగ వైభవంగా జరిపారు . ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ శ్రీ రామ నవమి అతి పవిత్రమైన పండగ దినం , ప్రేమకు గౌరవం ఇచ్చిన దినం , సీత రాముల కళ్యాణం సకల మానవాళి మనుగడకు నిరంతరం స్ఫూర్తినిచ్చే ఆనందకర సంబరం, అందుకే నిత్య కల్యాణ రాముడు ప్రేమను పంచె జగదానంద కారకుడు. శ్రీ రాముని చరిత్ర చూస్తే ప్రతి క్షణం రాముడు ఎదుటివారి ప్రేమకు ఎనలేని గౌరవం ఇచ్చాడు , అమ్మ కౌసల్యకు , నాన్న దశరధునికి , పినతల్లి కైకేయకి , గురువు విశ్వామిత్రునికి , తమ్ముడు భరతుడికి , దాసి మందరకి , స్నేహితుడు సుగ్రీవునికి , భక్తుడు ఆంజనేయునికి , శత్రువు రావణాసురుడికి , విధేయుడు విభీషనుడికి , భక్తురాలు సబరికి , వేచిచూసే అహల్యకి , సాయమందించిన వానరులకు , ఉడతకు , వారధి నిర్మించిన అంగదుడుకి , భాద్యతనెరిగిన జటాయువుకి, ప్రాణం కన్నా విలువైంది శ్రీరాముని పాదపద్మములు అన్న సీతమ్మ తల్లి అజరామరమైన ప్రేమకి ఎనలేని గౌరవమిచ్చిన కథ రామాయణం ...అలాంటి సందేశాత్మక కథ తో త్వరలో రాబోతున్న లఘు చిత్రం, ఇది ప్రేమను గౌరవించే అందమైన శబ్ద దృశ్య కావ్యంగా తయారు కాబోతున్న "అలివేణి ఆణిముత్యమా "

టైటిల్ ఈ శుభదినమున రిలీజ్ చెయ్యడం చాలా ఆనందం కలిగిస్తున్నదని తెలిపారు . ఈ చిత్రంలో నూతన నటీనటులకు ఉచిత శిక్షణ ఇచ్చి నటన అవకాశం ఇస్తున్నామని, ఏ వయసువారైనా ఈ అవకాశం వినియోగించుకోవచ్చని, వివరాలకు 9848418582 ద్వారా సంప్రదించాలని పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమం లో సీఈఓ సీతారామ స్వామి , ఎడిటర్ నీరజభూషన్ , హీరో ప్రొడ్యూసర్ ఆదిత్యభూషణ్, కెమరామెన్ కిషోర్ తదితరులు హాజరయ్యారు.

## మౌలిక సదుపాయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్ల మెంటు పరిధి లో గల గ్రామీణ ప్రాంతాల లో మౌలిక సదుపాయాల కల్పన గురించి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి ప్రత్యేక దృష్టి సాధించారు.ఇందులో భాగంగా కశింకోట మండలం లో గల 13 గ్రామ పంచాయతీ లలో వేసవి నీటి ఎద్దడిని నివారించుటకు , మంచినీటి బోర్లు వేసేందుకు లితన పార్ల మెంటు నిధులు13 లక్షలు మంజూరు చేయించారు అదేవిధంగా స్మశానవాటికల లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన పార్లమెంట్ అభివృద్ధి నిధులు మంజూరు చేసిన పార్ల మెంటు సభ్యురాలు. చూచుకొండ , హరిపాలెం, తు మ్మపాల స్మశాన వాటికలకు ప్రహరీ గోడల నిర్మాణాలకు 5 లక్షలు , 10 లక్షలు, 5లక్షల వంతున వరుసగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో ఇప్పటికే చూచుకొండ ప్రహరి గోడ నిర్మాణం పూర్తి అయ్యిందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు కూడా సౌరవిద్యుత్ పరిశోధనా ఫలితాలు అందుబాటులో వుండే విధంగా ఇప్పటికే 2000 సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 20 గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ సోలార్ వీధి లైట్లు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడ్డాయని తెలిపారు. ప్రజల నుండి ప్రజాప్రతినిధుల నుండి వచ్చిన అనూహ్య మైన స్పందన కారణంగా మరిన్ని గ్రామాలలో సోలార్ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడానికి తన నిధులు 50 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే 25 లక్షలు విడుదల చేశామని తెలిపారు.ఈ నిధులతో పాయకరావు పేట నియోజక వర్గంలో పొందూరు, కోటవురట్ల, కైలాస పట్నం, యలమంచిలి , చోడవరం , మాడుగుల, నర్సీపట్నం నియోజక వర్గాలలో గల పలు గ్రామాలలో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవచేసే అవకాశం కలిగించిన గౌరవ ముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి తాను ఆజన్మాంతం కృతజ్ఞురాలనై ఉంటానని తెలిపారు.

# ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో అజయపురం, పెద్దగరువు ,డోలవాని పాలెం గ్రామాల్లో చలో ఢిల్లీ కార్యక్రమం పై విస్తృత ప్రచారం చేస్తున్న గిరిజనులు గ్రామీణ ఉపాధి హమి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధర,కౌలు రైతులకు సమగ్రమైన చట్టం చేయాలని డిమాండ్లుతో ఏప్రిల్ 5 చలో డిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సంఘం పిలుపునిచ్చారు. గురువారం రాత్రి అజయ్ పురం,డోలవానిపాలెం, జెడ్ బెన్నవరం కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించి నిరసనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత ప్రజలుపై బారాలు ఎక్కువ అయ్యాయని తెలిపారు.

పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే పేదలంతా ఐక్యమై ఉద్యమించడం తప్ప వేరే మార్గం లేదన్నారు.రైతులకు వ్యతిరేకంగా కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ లో రైతు ఉద్యమం స్ఫూర్తితో ఉద్యమించాలని అందుకోసం కార్మికులు,రైతులు,వ్యవసాయ కార్మికులు ఏకమై ఏప్రిల్ 5 న లక్షలాది మందితో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టాడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మన అనకాపల్లి జిల్లా నుండి వందలాదిగా గిరిజనులు, దళితులు వ్యవసాయ కార్మికులు సన్న చిన్నకారు రైతులు, కూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఉపాధి హామీ పథకానికి కేంద్రం బడ్జెట్లో సంవత్సరానికి రెండు లక్షల 40 వేల కోట్లు కేటాయించాలి. సంవత్సరంలో ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని, రోజుకు 600 రూపాయలు కూలీ ఇవ్వాలి. సమ్మర్ అలవెన్సు ఇతర అలవెన్సు,మస్టర్ విధానం పాత పద్ధతిలో కొనసాగించాలని

పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించలన్నారు.

కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల ప్రకారం రాష్ట్రంలో మిగులు భూములు బయటకు తీసి పేదలకు పంచాలని మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,విభజన చట్టంలోని హామీలన్నీ అమలు చేసి పెండింగ్ లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలని కే గోవిందరావు. సింగారపు వలసయ్య. పాంగి సూ%ం%రిబాబు. కిలో పొట్టి దొర డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో అదిసంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి విద్యా విహార్‌లో కిడ్స్ కాన్వకేషన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణ పురంలో ఈరోజు కిడ్స్ కాన్వకేషన్ యూకేజీ విద్యార్థి విద్యార్థులకు, గౌరవనీయమైన పి.రవిశంకర్ జూనియర్ సివిల్ జడ్జి కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మళ్ల రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్, ట్రస్ట్ ఉపాధ్యక్షుడు తలసు శ్రీను, జిల్లా ప్రతినిధి జామి శ్రీనివాస్, సమితి కన్వీనర్ డోకి జగదీష్, తూముల శ్రీను, శరత్‌బాబు, సూర్య ప్రకాశ్, మద్ది కామేశ్వర్‌రావు, వి.జె.రావు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా వేద పండితులు నిర్వహించారు.ఈ సందర్భంగా రామాలయాలు సుందరవనంగా తీర్చిదిద్ది సీతారాముల కళ్యాణం జరిపించారు. జెడ్. కొత్తపట్నం, కంచుగోమల, మచ్చవాని పాలెం, ఓమ్మవరం, ధర్మ వరం, చీమలపాడు గ్రామల్లో గ్రామల్లో ఆయా గ్రామ పురోహితులు వేపా ధర్మ ఫణి గారి చేతులు మీదుగా శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ సీత రాముల కళ్యాణం కీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంపీడీవో



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పరవాడ ఎంపిడిఓ హేమసుందర్ సూచించారు. మండలంలోని వాడచీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రం తో పాటు జగనన్న గోరుముద్ద ( మధ్యాహ్న భోజన పథకం)ను శుక్రవారం పరిశీలించారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి మంచి ఫలితాలు సాధించింది పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో మెను అప్పటికి ఇప్పటికి ఉన్న తేడా ఎలా ఉందని బాలలను అడిగి తెలుసుకున్నారు. రోజుకో రకమైన మెనూ వండి పెట్టడం వల్ల తృప్తిగా తింటున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ కే.సునీత, ఈఓఆర్డి పద్మజ, హెచ్.ఎం కె.జగన్ మోహన్ నాయుడు, ఖగేష్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి 82 వ వార్డు శారదా కాలనీలో ఇటీవల మరణించిన చిత్తా నాగమణి గారి పేరిట మంజూరు అయిన వైఎస్ఆర్ బీమా పథకం 10 వేల రూపాయలు, స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు వ్యక్తి గత సహాయంగా 10 వేల రూపాయలు కలిపి మొత్తం 20 వేల రూపాయలను శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు శారదా కాలనీ లోని వారి ఇంటికి వెళ్లి ఆమె కుమార్తె చిత్తా జయశ్రీ, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి గైపూరి రాజు, సచివాలయ అధికారులు ఊర్మిళ, విజయలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ సూర్యనారాయణ రెడ్డి, కోన ఉమా, పేలూరు కళ్యాణ్, డొంక సత్తిబాబు, నంబారు అప్పారావు, డేనియల్, మజ్జి అప్పలరాజు, మళ్ళ సంతోష్, కిక్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహణ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మార్చి 28 నుంచి 31 వరకు మండలాల వారీగా సమావేశంలు నిర్వహించడం జరుగుతుందని అలానే ఏప్రిల్ ఒకటి నుంచి ఐదో తారీకు వరకు సచివాలయాల వారీగా కన్వీనర్లు మరియు గృహ సారథులు అంతా కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహణపై సమావేశాలు నిర్వహించాలని అనంతరం ఏప్రిల్ 7వ తేదీ నుంచి అన్ని సచివాలయాల పరిధిలో గల గ్రామాలలో, వార్డులలో కన్వీనర్లు మరియు గృహ సారథులు కలిసి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమం వారం రోజులు పాటు నిర్వహించడంతో పాటు ఏప్రిల్ 14వ తేదీన ముగించడం జరుగుతుందని తెలిపారు. అందుకు తగ్గట్టుగా అందరూ కూడా సిద్ధం అవ్వాలని ప్రచార కార్యక్రమంలో చేయవలసిన అంశాలపై గృహ సారథులు అందరికీ కూడా స్పష్టంగా వివరించాలని ఎమ్మెల్యే సచివాలయం కన్వీనర్లకు మరియు సీనియర్ నాయకులకు స్పష్టం చేయడం జరిగినది. ఇప్పటికే మనం మండలాలు వారిగా గ్రహాలతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగిందని ప్రచార కార్యక్రమంలో ప్రతిరోసారథి మరియు కన్వీనర్ కలిసి వారి పరిధిలో గల గృహాలను సందర్శించి ఒక్కో ఇంటిలో కనీసం 10 నుంచి 15 నిమిషాలు గడపాలని వారికి ప్రభుత్వం చేసిన మేలును వివరించడంతోపాటుగా వారి సలహాలు చూసిన సైతం తెలుసుకొని వాటిని రికార్డు చేయాలని అలానే వారు అంగీకారంతో డోర్ స్టిక్కర్ మరియు ఫోన్ స్టిక్కర్లు అతికించి వారితో చివరిగా ఫోటో తీసుకొని పార్టీకి అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో ప్రతి ఒక్క గ్రామ వార్డు సచివాలయం కన్వీనర్ తో పాటు గ్రూప్ శారదలంతారో కూడా శ్రద్ధగా కార్యక్రమాలు నిర్వహించి మన ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా ఎమ్మెల్యే సచివాలయం కన్వీనర్ లందరికీ తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమాలలో పార్వతీపురం మండలం మరియు అర్బన్ ప్రజా ప్రతినిధులు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, గ్రామ వార్డు సచివాలయంల కన్వీనర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం పై గ్రామ, వార్డు సచివాలయం కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ 1వ తారీకు నుంచి 5వ తారీకు వరకు సచివాలయం కన్వీనర్లు మరియు గృహ సారథులు కలిసి సచివాలయాల వారీగా సమావేశాలు నిర్వహించారు.ఏప్రిల్ 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అన్ని గ్రామ, వార్డు సచివాలయంల పరిధిలో ఇంటి ఇంటికి జగనన్నే మ్మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమం గృహ సారదులచే నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం వచ్చే నెల ఏప్రిల్ 7వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా గల 15 వేల పైచిలుకు గ్రామ వార్డు సచివాలయాలలో ప్రారంభం కాబోతున్న ప్రచార కార్యక్రమం విధి విధానాలపై శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే జోగారావు అధ్యక్షతన పార్వతిపురం మండలం పరిధిలోగల సచివాలయం కన్వీనర్లు వైసిపి నాయకులు కలిసి క్యాంపు కార్యాలయంలోనూ అలానే పార్వతీపురం అర్బన్ కు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగినది.వారం రోజులు పాటు గ్రామ, వార్డు సచివాలయం కన్వీనర్లు మరియు గృహసారథలుతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమం ఏప్రిల్ 14 తారీకు వరకు నిర్వహించనున్న నేపథ్యంలో పార్టీ ఆదేశానుసారం ప్రచార కార్యక్రమం షెడ్యూల్ను ఈరోజు ఎమ్మెల్యే తెలియపరచడం జరిగినది.

# సూర్యుడి నుంచి శక్తివంతమైన సౌరతు ఫాన్.. ఆసియా ఆస్ట్రేలియాకు ముప్పు



సూర్యుని నుండి ఒక శక్తివంతమైన పేలుడు భూ వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతోందని నాసా తెలిపింది. భూమి పైపొరను అయనీకరణం చేసిందని.. ఇది ఆగ్నేయాసియా ఆస్ట్రేలియా న్యూజిలాండ్లో బలమైన షార్ట్వేవ్ రేడియో బ్లాక్అవుట్కు దారితీసిందని నాసా తెలిపింది. సూర్యుడి నైరుతి దిశ సమీపంలో ఉన్న సన్స్పాట్ నుండి మంట విస్ఫోటనం చెంది భూమిపైకి వచ్చిందని నాసా ఫొటోలు విడుదల చేసింది.

సూర్యుడిని ఎప్పుడూ పర్యవేక్షించే నాసా యొక్క సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ ద్వారా విస్ఫోటనం రికార్డు చేయబడింది. ఈ మంటను X1.2 మంటగా వర్గీకరించారు. X-తరగతి అత్యంత తీవ్రమైన మంటలను సూచిస్తుంది. సూర్యుడి నుంచి ఇది అత్యంత శక్తివంతమైన పేలుడు అని నాసా తెలిపింది. మంటలు సౌర విస్ఫోటనాల వల్ల రేడియో కమ్యూనికేషన్లు ఎలక్ట్రిక్ పవర్ గ్రిడ్లు నావిగేషన్ సిగ్నల్లను ప్రభావితం చేస్తాయి. అంతరిక్ష నౌకలు వ్యోమగాములకు ప్రమాదాలను కలిగిస్తాయి.

2023లో కేవలం మూడు నెలల్లో సూర్యుడి నుంచి సంభవించిన ఏడవ విస్ఫోటనం ఇది. ఇది 2022లో సూర్యుడి నుంచి వెలువడిన మొత్తం మంటల సంఖ్యకు సమానం. ఈ విస్ఫోటనం సూర్యుడిపై కొనసాగుతున్న కార్యకలాపాలు వేగంగా పెరుగుతాయని సూచిస్తుంది. సౌర చక్రం గరిష్ట పేలుళ్లకు దగ్గరగా ఉందని నాసా హెచ్చరించింది. ఈ మంటలు మార్చి 29న భూమిని తాకినట్లు తెలిపింది. దీని ద్వారా భూ వాతావరణాన్ని అయనీకరణం చేసిందని.. 30 MHz కంటే తక్కువ సిగ్నల్ ఇతర రేడియో సిగ్నల్స్ ను కోల్పోయామని ప్రకటించింది. దీనిని హామ్ రేడియో ఆపరేటర్లు ఇప్పటికే గమనించారు.

మూడు సంవత్సరాలలో అత్యంత బలమైన భూ అయస్కాంత తుఫాను భూమిని తాకిన కొద్ది రోజులకే ఈ సంఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భూ అయస్కాంత తుఫాను సూర్యుని యొక్క దక్షిణ అర్ధగోళంలో ఒక పెద్ద కరోనల్ రంధ్రం నుండి భారీ పేలుడు కారణంగా ప్రేరేపించబడి బయటకు వచ్చేసింది.

భూమి యొక్క మాగ్నెటోస్పియర్ ప్రధాన భంగాని ఈ సౌర తుఫాన్ ల వల్ల తీవ్ర ముప్పు అని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అంతరిక్ష వాతావరణంలోకి చాలా సమర్థవంతమైన శక్తి మార్పిడి సంభవిస్తుందని.. ఇది కమ్యూనికేషన్ అంతరిక్ష ప్రయోగాలకు ఇబ్బంది అని తెలిపారు.

గత వారం ప్లాస్మా సూర్యుని ఉపరితలం పైన పేలింది. 14 భూమిలు ఒకదానితో ఒకటి పేర్చబడి ఉన్నంత ఎత్తుకు ఇది ఎగచిమ్మింది. నాలుగు ముఖ్యమైన సౌర మంటలు 22 కరోనల్ మాస్ ఎజెక్షన్లు జియోమాగ్నెటిక్ తుఫాను గత వారంలో సూర్యుని నుంచి పేలి బయటకు వచ్చాయని నాసా తెలిపింది.

# మరో కొత్త వైరస్ .. ముక్కునుంచి రక్తం కారి 24 గంటల్లో మరణం!



ఆఫ్రికాలో కొత్త వైరస్ భయపడుతోంది. ఇది ఏంటనేది ఇప్పటివరకూ గుర్తించబడని వ్యాధిగా ఉంది. ముక్కులో రక్తస్రావమైన 24 గంటల్లో సోకిన వ్యక్తిని చంపేస్తుందని నివేదించబడింది. పశ్చిమ ఆఫ్రికాలోని బురుండిలోని ఈశాన్య ప్రాంతంలో ముగ్గురి ప్రాణాలను ఈ కొత్త వైరస్ బలిగొంది. దీనిబారిన పడిన వారిలో జ్వరం తలనొప్పి నీరసం వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య పెరుగుతుండడంతో ఆందోళన కలిగిస్తోంది. వేగంగా వ్యాప్తి చెందుతుండడంతో దీన్ని నియంత్రించడానికి పట్టణంలోని ప్రజలంతా క్వారంటైన్ లో ఉండాలని సూచిస్తున్నారు.

మార్బర్గ్ ఎబోలా వంటి చిన్న రక్తనాళాల గోడలను దెబ్బతీసి వాటిని లీక్ చేసేలా చేసే ఒకరకమైన వైరల్ హెమరేజిక్ ఫీవర్కి సంబంధించిన లక్షణాలు కనిపిస్తున్నాయి. అయితే ఆరోగ్య మంత్రి ఇప్పటికే రెండు అనారోగ్యాలను తోసిపుచ్చారని స్థానిక మీడియా తెలిపింది.

కిరుండోలోని గవర్నర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నుండి నిపుణులు సేకరించిన నమూనాల ఫలితాలను పరిశోధిస్తున్నారు. మరణించిన వ్యక్తులు గిటోబ్ కమ్యూనిటీకి చెందినవారు. వారుబజిరో ప్రాంతంలోని మిగ్వా కొండ సమీపంలో నివసించారు. నమోదైన కేసులన్నీ ఇక్కడి నుంచి వచ్చినవేనని అధికారులు తెలిపారు. "వైరస్ చాలా వేగంగా చంపుతుంది. సోకిన వ్యక్తి 24 గంటల్లో మరణిస్తున్నాడని వైద్యులు తెలిపారు.

పొరుగు దేశం టాంజానియా మొదటిసారిగా ఈ వైరస్ వ్యాప్తిని ప్రకటించిన వెంటనే అప్రతమత్తమైంది. దీనిలో ఎనిమిది మంది లక్షణాలు ఉన్నవారిని గుర్తించి క్వారంటైన్ పంపింది. ఇందులో ఐదుగురు మరణించారు. బురుండితో నేరుగా సరిహద్దు ఉన్న టాంజానియా వాయువ్య ప్రాంతంలో ఈ కేసులు కనుగొనబడ్డాయి.

ఫిబ్రవరిలో మొట్టమొదటిసారిగా ఈ వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు ప్రకటించిన తరువాత పశ్చిమ ఆఫ్రికాలోని ఈక్వటోరియల్ గినియాలో ఈ అంటువ్యాధికి సంబంధించిన మరో ఎనిమిది కేసులను ధృవీకరించారు..

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కొత్త కేసులు మూడు విభిన్న ప్రావిన్సుల్లో దాదాపు 100 మైళ్ల దూరంలో కనుగొన్నారు. "వైరస్ యొక్క విస్తృత ప్రసారాన్ని ఇది సూచిస్తుంది

ఇతర దేశాల సరిహద్దులో ఉన్న ప్రావిన్సులలో కేసులు కనుగొనబడినందున "అంతర్జాతీయ వ్యాప్తి ప్రమాదాన్ని తోసిపుచ్చలేము" అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

ఎబోలా మాదిరిగానే కోవిడ్ మార్బర్గ్ మరియు సంబంధిత వైరస్లు ఉన్నాయని.. రోగులందరికీ పరీక్షలు చేస్తునట్లు ఆయా దేశాల అధికారులు తెలిపారు. ఈ వైరస్ జంతువు నుంచి మనుషులకు వ్యాపిస్తే అది జూనోటిక్ వ్యాధి అవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం జూనోటిక్ అనారోగ్యాలు ఆఫ్రికాలో మరింత సమస్యగా మారుతున్నాయని.. ఆఫ్రికా దేశాలు అలెర్ట్ గా ఉండాలని.. ప్రపంచదేశాలు జాగ్రత్త వహించాలని సూచించారు.

# ప్రాణం తీసిన మస్కిటో కాయిల్

## ఒకే కుటుంబంలో ఆరుగురు మృతి

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని విషాద ఘటన చోటు చేసుకుంది. దోమల నివారణకు వాడే మస్కిటో కాయిల్స్ ఏకంగా కుటుంబంలోని ఆరుగురిని బలితీసుకున్నాయి. ఇంట్లో దోమల బెడద నుంచి తప్పించుకునేందుకు మస్కిటో కాయిల్స్ పెట్టుకుని ఆ కుటుంబం నిద్రకు ఉపక్రమించింది. అయితే, తెల్లవారేసరికి ఆ కాయిల్స్ వాసనకు ఊపిరాడక ఆ కుటుంబంలోని ఆరుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఓ ఏడాదిన్నర చిన్నారి కూడా ఉంది.


ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఈశాన్య ఢిల్లీలోని శాస్త్రి పార్క్ ప్రాంతంలో బాధిత కుటుంబం నివాసం ఉంటోంది. గురువారం రాత్రి దోమలను నివారించేందుకు వీరు మస్కిటో కాయిల్ను అంటించి పడుకున్నారు. రాత్రి సమయంలో ఈ కాయిల్ పరుపుపై పడి మెల్లగా అంటుకుని పొగ అలుముకుంది. ఇక తలుపులు, కిటికీలు కూడా పూర్తిగా మూసి ఉన్నాయి. పొగ కమ్ముకోవడాన్ని గమనించి వారు బయటికి వెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ.. విషపూరిత గాలి పీల్చడంతో స్పృహతప్పి పడిపోయారు. శుక్రవారం ఉదయం వారి ఇంటి నుంచి మంటలు రావడం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు.. తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లారు. అప్పటికే ఆరుగురు చనిపోయి ఉండగా.. మరో ముగ్గురు అపస్మారక స్థితిలో ఉన్నారు. దీంతో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రాత్రంతా విష వాయువు పీల్చడంతోనే ఈ కుటుంబంలోని ఆరుగురు మరణించారని, మరో ముగ్గురు అపస్మారక స్థితిలోనే ఉన్నారని తెలిపారు. ముగ్గురి ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని చెప్పారు.

# విద్యాహక్కు చట్టం అమలు. (ఏప్రిల్ 1-2010)




దేశంలో ఉచిత విద్య నందించడానికి 6 నుండి 14 ఏళ్ల లోపు బాల బాలికలందరికీ నిర్బంధ విద్య నందించడానికి విద్యాహక్కు చట్టం 1 ఏప్రిల్ 2010 నుండి అమలులోకి వచ్చింది. విద్యను బాల బాలికల హక్కుగా గుర్తించడం ఈ చట్టం లక్ష్యం. అన్ని ప్రవేట్ పాఠశాలలు 1 వ తరగతి లో 25 శాతం సీట్లలో, పరిసరాల బలహీన వర్గాల పేద పిల్లలను చేర్చుకుని, ప్రాథమిక విద్య పూర్తయేవరకు వారికి ఉచితంగా చదువు చెప్పించాలి. వీరి ఖర్చు ప్రభుత్వం చెల్లిస్తుంది. స్కూళ్ళలో 40:1 విద్యార్థి, టీచర్ల నిష్పత్తి ఉండాలని చట్టం స్పష్టం చేసింది. 2002 లో భారత రాజ్యాంగాన్ని 86 వ సవరణ చేశారు. ఉచిత విద్య అందించడానికి చట్టాలు చేసిన దేశాల ప్రక్కన భారత 135 వ దేశంగా చేరిందని యునెస్కో పేర్కొంది. ప్రతి వ్యక్తి జీవితంలో విద్య అతి ముఖ్యమైంది. విద్యా ద్వారానే మనిషి మేధస్సు వికసిస్తుంది. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అవగాహన చేసుకోవడానికి ఉపయోగ పడుతుంది. విద్య కున్న ఈ ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం ద్వారా భారత రాజ్యాంగం లోని ప్రాధమిక హక్కులలో విద్య కూడా చేరింది. ఈ చట్టం 1 ఏప్రిల్ నుంచి దేశంలో అమలవుతుంది. ఇందులో ముఖ్యంగా 6-14 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలందరూ ఉచిత, నిర్బంధ ఎలిమెంటరీ విద్య పొందే హక్కు కలిగి ఉంటారు. ఈ చట్టం అమలు తీరును పర్యవేక్షించడానికి ప్రతి రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏర్పాటు చేస్తారు. పిల్లలందరిని తప్పకుండా బడి లో చేర్చి, చదువు మానకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, తల్లిదండ్రుల కు ఉంది. కనీసం ఈ చట్టం అమలు ద్వారానైనా దేశంలో నిరక్షరాస్యుల సంఖ్య తగ్గి అక్షరాస్యుల శాతం పెరగాలని, అందరూ చదవాలని - అందరూ ఎదగాలని ఆశిద్దాం. జాతి ని శక్తివంతం చేయడానికి ఈ విద్యాహక్కు చట్టం సహకరిస్తుందని ఆశిద్దాం...చదువు కోసం చేయి చేయి కలుపుదాం.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.



## సర్వాంతర్యామి- బాబా

షిరిడీలో ఉన్నావని భ్రమలో ఉంటిమి
సర్వాంతర్యామివని
ఎందెందు వెతికిన
అందందు కలవని తెలుసుకోలే కుంటిమి.

భ్రమలను తొలగించి
మమ్ము కరుణించి
మా మొరాలకించి
మమ్ము కాపాడ వయ్యా శ్రీ సాయి.

త్రిమూర్తుల రూపం
పిలిచిన వెంటనే పలికే దైవం
మానవ రూపంలో షిరిడీలో
నడయాడిన దైవ స్వరూపం.

నీ లీలలు తెలిపి
మా కనులు తెరిపించి
వెన్ను తట్టి నడిపించి
మమ్ము కాపాడితివి.

బేధాలు మరచిపొమ్మని
తేలిక మాటలతో వేదాలు నేర్పి
జ్ఞానాన్ని బోధించి
విజ్ఞానవంతులుగా చేసితివి.

బోధలు ,లీలలు తెలియని వారు లేరు
నిన్ను నమ్మి కొలిచే వారే అందరూ
ఏ రూపంలో కొలిచిన
అ రూపంలోనే అగుపించితివి.

శూన్య మైనది ఈ లోకం
ఆత్మ ఒక్కటే శాశ్వతం
ఆత్మ పరమాత్మలో కలిసే వరకు
నీ నామస్మరణను మరువం.

ధూర్జటి నాగమణి

# చిరు ధాన్యాల వినియోగం ఉద్యమం కావాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** చిరు ధాన్యాల వినియోగం ఉద్యమం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. చిరు ధాన్యాలు ఉపయోగించడం వలన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. చిరు ధాన్యాలు ప్రతి ఒక్కరూ తినాలని, భవిష్య తరాలు శత శాతం చిరు ధాన్యాలు తినే విధంగా బాటలు వేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంలో భాగంగా చిరు ధాన్యాల మహోత్సవంను పార్వతీపురం ఐటిడిఎ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ శుక్ర వారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవన విధానంలో మార్పు రావాలని అన్నారు. ఐక్య రాజ్య సమితిలో భారత దేశం చిరు ధాన్యాల ప్రస్తావన తీసుకువచ్చి అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం జరుపుకునే విధంగా చేశారని ఆయన పేర్కొన్నారు. 1965 సంవత్సరంలో చిరు ధాన్యాల పంటలు 20 శాతంగా ఉండగా, ప్రస్తుతం 6 శాతంగా ఉందని ఆయన తెలిపారు. తక్కువ ఆదాయ వర్గాలు మాత్రమే తింటారు అనే ప్రజల్లో మానసికమైన ఆలోచనా విధానం కూడా చిరు ధాన్యాలు తగ్గుదలకు కారణమని ఆయన చెప్పారు. గ్రీన్ రివల్యూషన్ లో వరి, గోధుమల పంటలు ఎక్కువగా పండించడం ప్రారంభించడం, చిరు ధాన్యాలు తగ్గించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రజల్లో రక్త హీనత ఎక్కువగా కనిపిస్తున్నాయని, హైపర్ టెన్షన్, మధుమేహం కేసులు ఫ్యామిలీ డాక్టరు విధానం పరీక్షలలో కనిపిస్తుందని ఆయన చెప్పారు. శారీరక వ్యాయామం తగ్గుదల ఇందుకు ఒక కారణం అని అన్నారు. చిరు ధాన్యాలు వలన ఆహార భద్రత వస్తుందని ఆయన చెప్పారు. చిరు ధాన్యాల పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, చిన్న సన్నకారు రైతులు ఇబ్బందులు లేకుండా పండించవచ్చని ఆయన సూచించారు.




ఎటువంటి వాతావరణాన్ని అయినా తట్టుకోగల మంచి పంట అన్నారు. చిరు ధాన్యాల ఉత్పత్తి పెంచాలని, వ్యవసాయ శాఖ సరైన మార్గదర్శత్వం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. చిరు ధాన్యాలకు డిమాండ్ ఉండాలని, చిన్న పట్టణాల్లో కూడా డిమాండ్ రావాలని అందుకు ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ విధానంలో మార్పు వస్తుందని, మద్దతు ధర ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యానికి చిరు ధాన్యాలు చాలా అవసరమన్నారు. ఆరోగ్యం బాగుంటే ఆర్థికంగా బాగుంటుందని ఆయన చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టడంతో ధాన్యం బాగా దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఐదు సంవత్సరాల కాలంలో చిరు ధాన్యాల పంటను పెంపుదల చేయుటకు ప్రభుత్వం నిర్ణయంచిందని అన్నారు. కనీస మద్దతు ధరను కూడా ప్రకటించారని ఆయన చెప్పారు. దిగుబడి జరిగిన పంట మొత్తం కొనుగోలు చేయుటకు ముఖ్య మంత్రి ప్రకటించారని ఆయన అన్నారు. చిరు ధాన్యాలతో అంగన్వాడీ కేంద్రాలలో, మధ్యాహ్న భోజనంలో ఆహార పదార్థాల తయారీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లాలో 4 వేలు ఎకరాల్లో చిరు ధాన్యాల పంటలు వేస్తున్నారని, ప్రస్తుతం 4 వందల ఎకరాల్లో పంట ఉందని అన్నారు. 90 శాతం సబ్సిడీతో విత్తనాలు సరఫరా చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో ఎకరాకు 2 నుండి 3 బస్తాలు దిగుబడి వస్తుందని, విత్తనాల రకాలు మార్చుకొని దిగుబడి పెంచాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎక్కువ చిరు ధాన్యాల పంట విస్తీర్ణం పెంచుటకు కార్యాచరణ ప్రణాళిక ఉందని, ముఖ్యంగా రాగి విత్తనాలను రాయితీపై అందించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుకు గిట్టుబాటు ధర రావాలి, ఎగుమతి చేయాలని ప్రభుత్వం ధ్యేయమని, పంటలో నాణ్యత ఉండాలని ఆయన పేర్కొన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి మాట్లాడుతూ ఆహారం మార్పు చెందడంతో అనేక రకాల వ్యాధులకు గురి అవుతున్నామని అన్నారు. చిరు ధాన్యాలు తీసుకుంటే అన్ని విటమిన్స్ లభిస్తాయని, శారీరక దారుఢ్యం కలిగి ఉంటారని ఆమె తెలిపారు. గర్భిణీలు తీసుకోవడం వలన మంచి పోషకాహారం అంది ఆరోగ్యకర పిల్లలు పుడతారని, ఆరోగ్యకర సమాజం నెలకొంటుందని ఆమె వివరించారు. ఆహార భద్రత అధికారి మాట్లాడుతూ కొర్రలు, సామలు, అండు కొర్రలు, ఊదలు, అరికెలు మంచి పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలు అన్నారు. కె.పి.ఎం పాఠశాల 9వ తరగతి విద్యార్థి బి.బాందవి ఆంగ్లంలో ప్రసంగించి సభకు హాజరైన వారికి ఔరా అనిపించింది. ప్రధాన మంత్రి చిరు ధాన్యాలను ప్రజా ఉద్యమంగా చేసి అంతర్జాతీయ చిరు ధాన్యాల దినోత్సవం ను జరుపుకునే విధంగా చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాలను సాగు చేస్తున్న రైతులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఎం.యు ఏపిడి వై. సత్యం నాయుడు, రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తేజేశ్వర రావు, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

## రద్దు సీరియల్ ఇంకెంత వరకు సాగుతుంది? టీ బీజేపీలో కొత్త నిరాశ



ఒకటి తర్వాత ఒకటి చొప్పున చోటు చేసుకున్న పరిణామాలు తెలంగాణ బీజేపీ క్యాడర్ కు.. ఒక స్థాయి నేతలకు అస్సలు మింగుడుపడని రీతిలో మారుతున్నాయి. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయాలని.. బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న పట్టుదలను ప్రదర్శిస్తున్న వైనం తెలిసిందే. అయితే.. ఈ ప్రక్రియలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఒకపట్టాన జీర్ణించుకోలేనట్లుగా ఉన్నట్లుగా చెబుతున్నారు.

మాంచి స్పీడ్ మీద వెళుతున్న వాహనాన్ని అదేపనిగా బ్రేకులు వేస్తే.. ఏం జరుగుతుంది? ఇప్పుడు అలాంటి తీరే బీజేపీ అధినాయకత్వంలో నెలకొన్నట్లుగా చెబుతున్నారు.

కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడుతున్న టీబీజేపీకి.. కేంద్రం నుంచి అందాల్సినంత సాయం అందటం లేదంటున్నారు. క్యాడర్ ను ఉత్సాహపరిచేందుకు వీలుగా అధినాయకత్వం తరచూ పర్యటనలు చేయటం.. నేతలకు.. కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని అందిస్తూ ఎలా ముందుకు వెళ్లాలన్న రోడ్ మ్యాప్ చాలా అవసరం.

అయితే.. ఈ విషయంలో బీజేపీ అధినాయకుల పర్యటనలు షెడ్యూల్ కావటం.. చివర్లో రద్దు కావటం ఈ మధ్యన మరీ ఎక్కువ అవుతుంది. దీంతో.. ఉత్సాహంగా ఎదురుచూస్తున్న టీబీజేపీ నేతల ఉత్సాహం మీద నీళ్లు చల్లినట్లుగా మారుతుంది.

జనవరి నుంచి ఇప్పటివరకు రెండుసార్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనలు షెడ్యూల్ అయి మరీ రద్దు కావటం తెలిసిందే. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటనలు సైతం షెడ్యూల్ అయి.. చివర్లో రద్దు అవుతున్నాయి.

తాజా పర్యటన కూడా రద్దు అయినట్లుగా ప్రకటన వెలువడింది. బీజేపీ అగ్రనేతల పర్యటనలు షెడ్యూల్ కావటం.. చివర్లో రద్దు కావటం ఒక అలవాటుగా మారిందన్న మాట బలంగా వినిపిస్తోంది. ఈ పరిణామం క్యాడర్ లో ఒకలాంటి నిరాశను పెంచుతుందన్న మాట వినిపిస్తోంది. ఇంతకూ రద్దు సీరియల్ ఎందుకు సాగుతునట్లు? పర్యటనల రద్దు వెనకున్న అసలు కారణాలేంటి? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# రక్త హీనత నివారణ ధ్యేయం కావాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో రక్త హీనత నివారణ ధ్యేయంగా వైద్య అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో జిల్లా కలెక్టర్ శుక్ర వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్త హీనత బాధితులను గుర్తించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో రక్త హీనత పరీక్షలు చేయాలని, గణాంకాలు వాస్తవంగా ఉండాలని ఆయన అన్నారు. వైద్యులు స్వయంగా పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. మక్కువ, పెదంకలం, ఎం.సింగుపురం, బాలేరు, శంబర, అరసాడ తదితర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓలు, ప్రోగ్రాం అధికారులు సందర్శించి పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్ 2వ తేదీ నాటికి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత పరీక్షలపై నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత నివారణలో చురుకైన పాత్రను పోషించి సంతృప్తి సాధించాలని ఆయన అన్నారు. ప్రజలకు మేలు జరగాలని ఆయన స్పష్టం చేశారు. కిశోర బాలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీల హిమోగ్లోబిన్ పరిశీలించాలని, మాతా శిశు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. మాతృ శిశు మరణాలు గణనీయంగా తగ్గాలని ఆయన అన్నారు. టీకాల కార్యక్రమం (ఇమ్యునైజేషన్) శత శాతం జరగాలని, ప్రతి ఒక్కరి వద్ద టీకాల కార్డు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వ్యాప్తి చెందుతున్న వ్యాధులను సాధారణ సమస్యగా పరిగణించరాదని ఆయన పేర్కొన్నారు. వాక్సినేషన్ సీరియస్ గా తీసుకోవాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆయన చెప్పారు. ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగాలని, గర్భిణీలకు ఆరోగ్య కార్డులు ఉండాలని అన్నారు.

లిమలేరియా స్ప్రేయింగ్ కు కమిటీలు.

జిల్లాలో మలేరియా స్ప్రేయింగ్ కు గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మే 15 నుండి స్ప్రేయింగ్ జరగనున్నట్లు ఇన్ ఛార్జ్ జిల్లా మలేరియా అధికారి




డా.శ్యామ్ కుమార్ తెలియజేయగా ఆశా, ఏఎన్ఎం, తదితరులతో కమిటీ ఏర్పాటు చేసి, స్ప్రేయింగ్ జరిగే సమయంలో కమిటీ సభ్యులు పక్కాగా హాజరు అయ్యేటట్లు చూడాలని ఆయన ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమంపై పర్యవేక్షణ ఉండాలని, ఏపిఎంఐడిసి సాలూరు, పార్వతీపురంలలో చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రహదారులు, భవనాలు శాఖ చేపడుతున్న పనులపై నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి.వాగ్దేవి, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, ఇన్ ఛార్జ్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. డి.వి. రమణ, ప్రోగ్రాం అధికారులు డా. వినోద్, డా. టి.జగన్మోహన రావు, డా.శ్యామ్ కుమార్, ఆర్ అండ్ బి కార్యనిర్వహణ ఇంజినీర్ ఎం. జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ ఆందోళనకరంగా కరోనా కేసుల పెరుగుదల



భారతదేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఒక పక్కన కరోనా కేసులు పెరుగుతున్నాయని చెప్పినా ప్రజలలో మాత్రం కరోనా పట్ల జాగ్రత్తలు ఏ కోశానా కనిపించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం పెరుగుతున్న కరోనా కేసులతో ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కేసులు పెరుగుదల ఇదే విధంగా కొనసాగుతూ పోతే మళ్లీ దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రం కరోనా కేసులు పెరుగుతున్న రాష్ట్రాలలో కరోనా కట్టడికి పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

నిన్న 3000 మార్కు దాటి నమోదైన కరోనా కేసులు, నేడు కూడా 3000 మార్కును దాటి నమోదైన పరిస్థితి కనిపిస్తుంది. గత కొన్ని రోజులకు ముందు వందల్లో నమోదైన కరోనా కేసులు ప్రస్తుతం వేలల్లో నమోదు కావడం, క్రమంగా కరోనా కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తుంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం భారతదేశంలో గత 24 గంటల్లో 3,095 కరోనా కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం దేశంలో క్రియాశీల కేసులు 15,208 కి పెరిగాయి.

గత 24 గంటల్లో కరోనా మహమ్మారి కారణంగా మరణించిన వారి సంఖ్య ఐదు గా నమోదయింది. కేరళలో ముగ్గురు కరోనా మహమ్మారి కారణంగా మృతిచెందగా, గోవా గుజరాత్లలో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉంటే కరోనా రోజువారి పాజిటివిటీ రేటు 2.61 శాతంగా నమోదు కాగా, కరోనా వారపు పాజిటివిటీ రేటు 1. 91 శాతంగా నమోదు అవుతుంది. కాగా ప్రస్తుతం ఉన్న యాక్టివ్ కేసులు ఇప్పటివరకు నమోదు అయిన మొత్తం ఇన్ఫెక్షన్లలో 0.03% గా ఉన్నాయి.

జాతీయ కరోనా రికవరీ రేటు 98.78 శాతంగా నమోదయింది. గత 24 గంటల్లో మొత్తం 1390 మంది కరోనా బారి నుండి కోలుకున్నారు. దీంతో కరోనా నుండి కోలుకున్న వారి సంఖ్య దేశవ్యాప్తంగా 4, 41,69,711 కు చేరుకుంది. ఇదిలా ఉంటే దేశ రాజధాని ఢిల్లీలోనూ కరోనా కేసులు బాగా పెరుగుతున్నాయి నిన్న ఢిల్లీలో 295 తాజా కరోనా కేసులు నమోదు కావడం తో పాజిటివిటీ రేటు 12.48 శాతానికి చేరుకుంది. ఢిల్లీలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నేడు సమావేశాన్ని నిర్వహించి, కరోనా నియంత్రణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** బోయ/వాల్మీకులను గిరిజన తెగల జాబితాలో కలపాలని రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి రద్దు చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేసాయి.ఈమేరకు మన్యం బంద్ లో భాగంగా పార్వతీపురం లో ప్రదర్శన, ధర్నా, అడవితల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసారు. అంతకు ముందు పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేటు వద్ద బైటాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. సాంప్రదాయ గిరిజన ప్రజలకు నష్టం చేసే తీర్మానం పై మౌనం వీడాలని నినదించారు.తెలుగుదేశం ప్రభుత్వం ఇదే తీర్మానం చేసినప్పుడు గగ్గోలు పెట్టిన ప్రస్తుత వైసీపీ నేతలు ఎందుకు నోరు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీలో చేసిన తీర్మానం రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రామాస్వామి,రామారావు, సీతారాం, రంజిత్ కుమార్, జయన్న, పారమ్మ,గౌరమ్మ, చంద్ర శేఖర్, ప్రభాకర్, నాగార్జున, రాజు ,సూరయ్య, లచ్చయ్య పార్వతీపురం మండలానికి చెందిన గిరిజన సర్పంచ్ లు ,ఎంపీటీసీలు వందలాది మంది గిరిజన యువత పాల్గొన్నారు.

## సిపిఎం నేత సత్యనారాయణను పరామర్శించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల అనారోగ్యానికి గురైన సిపిఎం సీనియర్ నాయకుడు, ఏ ఎం ఏ ఏ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ మళ్ళ సత్యనారాయణ నివాసానికి రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ వచ్చి, సత్యనారాయణ యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. . ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, సీనియర్ నాయకుడు కొణతాల మురళీకృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, పార్టీ నాయకులు బొడ్డేటి శివకృష్ణ, మళ్ళ స్వామి, గొన్నాబత్తుల వెంకటరమణ, గైపూరి రాజు, మున్నూరు శ్రీనివాస్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వివేకా హత్యపై ఛార్జిషీట్

ఏపీలో తీవ్ర సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ ఛార్జిషీట్ దాఖలుకు సిద్ధమవుతోంది. తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ మారింది. దీంతో కొత్త సిట్ త్వరలో ఈ కేసును కొలిక్కి తీసుకొచ్చి అభియోగపత్రం దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు హైదరాబాద్ సీబీఐ కోర్టుకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ కోర్టులో ఇవాళ మరోసారి విచారణ జరిగింది. ఈ విచారణకు సీబీఐ నలుగురు నిందితుల్ని హాజరుపర్చింది. ఇందులో దేవిరెడ్డి



శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ యాదవ్ ను ఉన్నారు. అదే సమయంలో తాజా పరిస్థితిపై సీబీఐ మెమో కూడా దాఖలు చేసింది. ఇందులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మారిన సిట్ ఈ కేసును దర్యాప్తు చేయబోతున్నట్లు వెల్లడించింది.

ఇవాళ సీబీఐ కోర్టులో విచారణ సందర్భంగా సీబీఐ స్పెషల్ పీపీ ఈ మెమోను దాఖలు చేశారు. అనంతరం స్పెషల్ పీపీకి ఈ కేసు విచారణలో సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివేకా కుమార్తె సునీతారెడ్డి తరపు న్యాయవాది వెల్లడించారు. దీంతో తదుపరి విచారణను సీబీఐ కోర్టు.. వచ్చే నెల 28కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును వచ్చే నెల 30లోపు సీబీఐ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో రాబోయే నెల రోజుల్లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు తాజాగా హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి దాన్ని ఆ తర్వాత వెనక్కి తీసుకోవడం చర్చనీయాంశమవుతోంది.

## రామాలయానికి ఇత్తడి భజన వితరణ

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండల వైసీపీ యువజన సంఘం మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మరుపాక మోడల్ స్కూల్ చైర్మన్ రావి గోవిందరావు రామాలయానికి ఇత్తడి భజన వితరణగా అందించారు శ్రీరామనవమి నీ పురస్కరించుకొని మరుపాక పంచాయతీ దాసరయ్యపాలెం గ్రామాలయానికి తన వంతు సహకారంగా ఇత్తడి భజన తయారు చేయించి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.

# మీ గుండెను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాలు ఇవే..!



ప్రపంచవ్యాప్తంగా సంభవించే మరణాలకు గుండె సమస్యలు ప్రధాన కారణం. వాస్తవానికి, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఏడాదికి 17 మిలియన్ల కంటే ఎక్కువ మరణాలకు గుండె సమస్యలు కారణం అవుతాయి. చెడు ఆహారం అలవాట్లు, ఒత్తిడి, స్మోకింగ్, అల్కహాల్ తాగడం, శారీరక శ్రమ లేకపోవడం, కాలుష్యం వంటి కారణల వల్ల గుండె సమస్యలు ఎక్కువ అవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. గుండె బలహీనపడితే.. కరోనరీ ఆర్టరీ డిసీజ్, అరిథ్మియా, గుండె కండరాల సమస్యలు, గుండె కవాట సమస్యలు వంటి వ్యాధుల ముప్పు పెరుగుతుంది. ప్లాంట్ బేస్డ్ డైట్ గుండె జబ్బులు ముప్పును తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణలు చెబుతున్నారు. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలి.

**తాజా కూరగాయలు, ఆకుకూరలు..** తాజా కూరగాయలు, ఆకుకూరల్లో విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. కూరగాయల్లో యాంటీఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. కాలే, పాలకూర వంటి ఆకుకూరల్లో ఫైబర్ మెండుగా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె సమస్యల ముప్పు తగ్గుతుంది. పాలకూరలో నైట్రేట్లు లభిస్తాయి. వీటిని మన శరీరం నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుస్తుంది. ఇది రక్త ప్రసరణ సజావుగా సాగటానికి, హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి సహాయపడతాయి. దీంతో గుండె మీద ఒత్తిడి తగ్గుతుంది.

**బెర్రీస్..** బెర్రీస్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, విటమిన్లు, మినరల్స్ యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీల్లో ఆంథోసైనిన్‌లు ఉంటాయి. ఇది బెర్రీస్‌కు ప్రకాశవంతమైన రంగులను ఇచ్చే వర్ణద్రవ్యం. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఆంథోసైనిన్ శరీరంలో వాపు, మంటను తగ్గిస్తుంది. ఇన్ఫ్లమేషన్ కారణంగా గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. దీన్ని నివారించడానికి బెర్రీస్ తినడం మేలు. మీ గుండెను రక్షించుకోవడానికి రోజువారీ ఆహారంలో బెర్రీస్ చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

**ఓట్స్..** ఓట్స్‌లో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఓట్స్‌లో బీటా-గ్లూకాన్ అనే ఫైబర్ ఉంటుంది, ఇది గట్‌లో మందపాటి జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది, కొలెస్ట్రాల్‌ను బంధించి శరీరం నుంచి తొలగిస్తుంది. . మీ ఆహారంలో వోట్స్‌ను చేర్చుకోవడం వల్ల గుండె జబ్బులకు ప్రధాన ప్రమాద కారకం అయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించవచ్చని సూచిస్తున్నారు.

**పప్పుధాన్యాలు, చిక్కుళ్లు:** శనగల, కాయధాన్యాలు, బీన్స్, చిక్కుళ్లలో మొక్కల ఆధారిత ప్రోటీన్ అధికంగా ఉంటుంది. వీటిలో ఫైబర్ కూడా మెండుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. బీన్స్‌లో మెగ్నీషియం పొటాషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. చిక్కుళ్లలోని ఫైబర్ కొలెస్ట్రాల్, అధిక బరువును నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె సమస్యల ముప్పు తగ్గుతుంది.

**అవకాడో..** అవోకాడోలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. అవకాడో తరచుగా తీసుకుంటే.. గుండె ప్రమాదాల ముప్పు తగ్గించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి.

**తృణధాన్యాలు:** బ్రౌన్ రైస్, క్వినోవా, హోల్ వీట్ తృణధాన్యాలు ఫైబర్‌కు గొప్ప మూల. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా వీటిలో పుష్కలంగా ఉంటాయి. తృణధాన్యాల్లో కొవ్వులు కూడా తక్కువగా ఉంటాయి. ఇవి మీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# మొటిమలు తగ్గాలంటే.. ఈ టీలు తాగండి..!



అమ్మాయిలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్య మొటిమలు.. చర్మరంధ్రాలు మృతకణాలు, దుమ్ముతో మూసుకుపోవడం వల్ల వస్తుంటాయివి. నూనెలు ఎక్కువగా విడుదలవ్వడం వల్లా కూడా మొటిమలు వస్తుంటాయి. బ్యాక్టీరియా, హార్మోన్ అసమతుల్యత, కాలుష్యం, మాస్కులు, హెల్మెట్, కొన్ని రకాల ఔషధాలు వాడటం కూడా యాక్నేకు కారణమవుతాయి. మొటిమలు ముఖ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. మొటిమలను తగ్గించుకోవడానికి అమ్మాయిలు ఏవేవో క్రీమ్స్, ప్యాక్స్ వాడుతూ ఉంటారు. మొటిమలను దూరం చేయడానికి ఎక్స్‌టర్నల్ ట్రీట్మెంట్ మాత్రమే కాకుండా.. లోపలి నుంచి కూడా చికిత్స చేయాలని నిపుణులు చెబుతున్నారు. యాక్నె సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెర్బల్ టీలు సహాయపడతాయి. ఈ టీలు హార్మోన్ సమతుల్యతను మెరుగుపరచి, సెబమ్ స్రావాన్ని నియంత్రిస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను దూరం చేస్తాయి. ఈ టీల తరచుగా తాగితే.. మొటిమలు దూరమవ్వడమే కాదు.. మెరిసే చర్మం పొందవచ్చు.

**గ్రీన్ టీ, నిమ్మరసం..** గ్రీన్ టీ, నిమ్మరసం మొటిమల సమస్యకు చెక్ పెడతాయి. గ్రీన్ టీలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గ్రీన్ టీలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్స్‌ను దూరం చేస్తాయి . గ్రీన్ టీలోని కాటెచిన్‌లు, స్టెరాల్స్, ఫైటోన్యూట్రియెంట్స్, ఎసెన్షియల్ అమినో యాసిడ్స్. థినైన్, గ్లుటాలిక్ యాసిడ్, ట్రిప్టోఫాన్ యాక్నె ట్రీట్మెంట్‌కు సహాయపడతాయి. గ్రీన్ టీలోని పాలీఫెనాల్స్ చర్మంలో సెబమ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో మొటిమలు రాకుండా నివారించవచ్చు.

**పుదీనా టీ..** పుదీనా యాంటీ ఆండ్రోజెనిక్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని ఆండ్రోజెన్ స్థాయిలను తగ్గిస్తుంది. ఆండ్రోజెన్ మొటిమలను కలిగించే.. సెబమ్ స్రావాన్ని పెంచుతుంది. పుదీనాలో లిమోనెన్, విటమిన్ సి వంటి టెర్పెన్‌లు కూడా ఉంటాయి, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. పుదీనాలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, మొటిమలు నయం చేసే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. పుదీనా టీ.. మొటిమల వల్ల కలిగే నొప్పి, మంటను కూడా తగ్గిస్తుంది.

**ఎలా తీసుకోవాలి...** గుప్పెడు పుదీనా ఆకులను తీసుకుని కప్పు నీటిలో వేసి మరిగించి వడగట్టి తాగాలి. మీరు టేస్ట్ కోసం తేనె కలుపుకోవచ్చు. మొటిమలు లేకుండా స్పష్టమైన చర్మం కోసం రోజుకు ఒకటి లేదా రెండుసార్లు ఈ టీ తాగితే మంచిది.

**వేప టీ..** మొటిమలను ట్రీట్ చేయడానికి వేప ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వేపలో ఆస్ట్రింజెంట్ స్వాభావం ఉంటుంది. ఇది శరీరంలోని పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుంది. దీనిలో మొటిమల సమస్యకు చెక్ పెట్టే.. అజాడిరాక్టిన్, నింబోలిన్, క్వెర్సెటిన్ ఇతర క్రియాశీల పదార్థాలు ఉంటాయి. వేపలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి మంటను నివారిస్తాయి. మొటిమలు, మచ్చలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నిరోధించడానికి వేప సహాయపడుతుంది. వేపాకు క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీ చర్మంపై పేరుకున్న మురికి, డెడ్ సెల్స్‌ను శుభ్రం చేస్తుంది.

**ఎలా తీసుకోవాలి..** ఒక గ్లాస్ నీటిలో రెబ్బ వేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించండి. ఆ తర్వాత వడపోసి.. గోరువెచ్చగా అయిన తర్వత 1 టీస్పూన్ తేనె మిక్స్ చేయండి. మొటిమలు తగ్గే వరకు ఈ టీ రోజూ తాగుతుండాలి. ఇలా చేస్తే మచ్చలు కూడా మాయం అవుతాయి.

**పసుపు టీ..** పసుపు చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీనిలో కర్క్యుమిన్‌కు యాంటీబ్యాక్టీరియలు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియలు గుణాలు ఉంటాయి. అందుకే, టర్మరిక్ ఎక్స్‌ట్రాక్ట్‌ను యాంటీ యాక్నే క్రీమ్‌లలో, అయింట్‌మెంట్లలో వాడుతూఉంటారు.

**ఎలా తయారు చేసుకోవాలి..**

ఒక గ్లాస్ నీటిలో.. చిటికెడు పసుపు వేసి 5 నిమిషాల పాటు మరిగించండి. టేస్ట్ కోసం దీనిలో తేనె యాడ్ చేసుకోండి. ఈ టీని ఉదయం పూట తాగితే.. మొటిమల సమస్య దూరం అవుతుంది.

# అన్ని ఆరోగ్య సమస్యలకు నువ్వుల నూనెతో చెక్ పెట్టండి



ప్రస్తుతం జీవనశైలి వల్ల చిన్న వయసులోనే గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో, నువ్వుల నూనె ఒక వరం అని నిరూపించవచ్చు. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి.

నువ్వుల నూనె ఆహారం రుచిని పెంచడమే కాకుండా మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యం నుంచి మధుమేహం నియంత్రణ వరకు నువ్వుల నూనె ఎంతో మేలు చేస్తుంది. మీరు ప్రతిరోజూ నువ్వుల నూనెను వంట నూనెగా ఉపయోగిస్తే, అందులో ఉండే పోషకాలు గుండెను బలోపేతం చేస్తాయి. మంట నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. ఇది సూర్య కిరణాల వల్ల చర్మం దెబ్బతినడానికి కూడా అనుమతించదు. నువ్వుల నూనెలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు కనిపిస్తాయి. ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నువ్వుల నూనె వల్ల కలిగే ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకోండి.

నువ్వుల నూనె గుండె ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు. ఒమేగా-3, ఒమేగా-6, ఒమేగా-9 కొవ్వు ఆమ్లాల సమతుల్య నిష్పత్తి ఈ నూనెలో ఉంటుంది. ఒమేగా-3, ఒమేగా-6 బహుళఅసంతృప్తమైనవి. అయితే, ఒమేగా-9 ఫ్యాటీ యాసిడ్ మోనోశాచురేటెడ్. అధ్యయనం ప్రకారం, మీరు ఈ ఆరోగ్యకరమైన కొవ్వులను మీ ఆహారంలో ఉంచుకుంటే, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, నువ్వుల నూనె ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**వాపును నివారిస్తుంది:** నువ్వుల నూనెను యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మెడిసిన్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది కీళ్ల నొప్పి, పంటి నొప్పి, కోతలు లేదా బహిష్టుకు ముందు తిమ్మిరి కోసం ఉపయోగిస్తారు. ఇది చాలా కాలంగా భారతీయ ఇళ్లలో ఉపయోగించబడుతోంది.

**మధుమేహం నియంత్రణలో..** నువ్వుల నూనె మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధం. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. పెద్దలు నువ్వుల నూనెను తీసుకుంటే, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్ A1C తగ్గుతుందని ఒక అధ్యయనంలో కనుగొనబడింది.

**ఒత్తిడి-నిరాశలో..** నేటి జీవనశైలి వల్ల డిప్రెషన్ సమస్య సర్వసాధారణమైపోతోంది. యువతలో మానసిక ఆరోగ్య సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, నువ్వుల నూనె చాలా ప్రభావవంతంగా ఉంటుంది. దీన్ని ఉపయోగించడం వల్ల ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇది ఒత్తిడి, డిప్రెషన్ నుండి బయటపడటానికి సహాయపడుతుంది.

**చర్మ సంరక్షణ కోసం :** చాలా మందికి సూర్యరశ్మి వల్ల చర్మం దెబ్బతింటుంది. ఈ పరిస్థితిలో నువ్వుల నూనె ప్రయోజనకరంగా ఉంటుంది. నువ్వుల నూనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు UV దెబ్బతినకుండా చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు కనుగొన్నాయి. ఈ నూనె UV కిరణాలను 30 శాతం వరకు నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మిగిలిన నూనెలు దీన్ని 20 శాతం వరకు మాత్రమే చేయగలవు.

# దోసకాయ తినేటప్పుడు పొట్టు తీస్తున్నారా?




వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలలో దోసకాయ ఒకటి. ఇది శరీరానికి అవసరమైన శక్తితో పాటు తక్షణ తాజాదనాన్ని ఇస్తుంది. దోసకాయను భోజనం, సలాడ్, ఊరగాయలా అనేక రకాలుగా తినవచ్చు. అయితే, చాలా మంది దోసకాయను పొట్టు తీసి తింటారు. కానీ అలా చేయడం చాలా పెద్ద పొరపాటు చేసినట్లేనని చెబుతున్నారు.

వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారాలలో దోసకాయ ఒకటి. ఇది శరీరానికి అవసరమైన శక్తితో పాటు తక్షణ తాజాదనాన్ని ఇస్తుంది. దోసకాయను భోజనం, సలాడ్, ఊరగాయలా అనేక రకాలుగా తినవచ్చు. అయితే, చాలా మంది దోసకాయను పొట్టు తీసి తింటారు. కానీ అలా చేయడం చాలా పెద్ద పొరపాటు చేసినట్లేనని చెబుతున్నారు నిపుణులు. పొట్టు తీయకుండా దోసకాయ తినడం వలన పుష్కలంగా పోషకాలను పొందవచ్చు అని చెబుతున్నారు. దీని తొక్కలో విటమిన్ కె, విటమిన్ సి వంటి అనేక ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని చెబుతారు.

అయితే, దోసకాయ తినడానికి ముందు దానిని తినే విధానం గురించి తెలుసుకోవాలి. ప్రస్తుత రోజుల్లో, ఇంట్లో పండించిన దోసకాయలు తినే వారి కంటే మార్కెట్ నుండి కొనుగోలు చేసేవారే ఎక్కువగా ఉన్నారు. అందుకే దోసకాయలను తినడానికి ముందు వాటిని బాగా కడగాలి. లేదంటే.. ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దోసకాయను వేడి నీటితో కడిగిన తర్వాత తింటే.. దానిలోని సింథటిక్ వ్యాక్స్ దెబ్బతినకుండా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. దోసకాయలు విటమిన్లు సి, కె, పొటాషియం, మెగ్నీషియంతో సహా పోషకాలతో నిండి ఉన్నాయి. ఇవి డైటరీ ఫైబర్‌కు మంచి మూలం. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.

దోసకాయలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని సెల్ డ్యామేజ్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. దోసకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్ వంటి వివిధ పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దోసకాయలను సలాడ్, జ్యూస్ రూపంలో క్రమం తప్పకుండా తీసుకోవాలి. వేసవి కాలంలో ఇది మార్కెట్‌లో విరివిగా దొరుకుతుంది. ఈ సీజన్‌లో దీన్ని తగినంత పరిమాణంలో తీసుకోవాలి. దోసకాయను రోజూ తింటే శరీరంలో నీటి కొరత ఉండదు. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

# వైరల్ ఫీవర్, జలుబు, దగ్గు నుంచి మీరు కోలుకున్నారా



వ్యాధి నుంచి కోలుకున్న తర్వాత టూత్ బ్రష్ మార్చబడాలి. అది మిమ్మల్ని మళ్లీ వైరల్ ఇన్ఫెక్షన్ బాధితురాలిగా అనుమతించదు. అనారోగ్యం తర్వాత టూత్ బ్రష్ ఎందుకు మార్చాలో తెలుసుకుందాం.

కుటుంబంలోని వ్యక్తులు అనారోగ్యానికి గురవుతారు. ఇంట్లో ఏదైనా వ్యాధి ఉన్నప్పుడు.. పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని.. మీరు కోలుకున్న తర్వాత బెడ్‌షీట్ దిండు, ఇతర వస్తువులను శుభ్రం చేయాలి. ఇన్ఫెక్షన్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాధి సంక్రమణ ముగుస్తుంది.

ఈ మధ్యకాలంలో అంటు వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్, స్కిన్ ఇన్ఫెక్షన్ లేదా ఇతర ఇన్ఫెక్షియస్ బాక్టీరియా నుంచి ఎవరు అనారోగ్యానికి గురవుతున్నారో చూడండి. అనారోగ్యం సమయంలో రోగి పళ్లు తోముకుంటే నోటిలోని ఇన్ఫెక్షన్ బ్యాక్టీరియా టూత్ బ్రష్ కు అంటుకుందని వైద్యులు చెబుతున్నారు. దీని తర్వాత, రోగి కోలుకున్న తర్వాత కూడా అదే టూత్ బ్రష్‌ను ఉపయోగిస్తే ఆ టూత్ బ్రష్ ద్వారా ఇన్ఫెక్షియస్ బాక్టీరియా అతనిపై దాడి చేయవచ్చు.

**వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత టూత్ బ్రష్ మార్చండి:** ముఖ్యంగా ఫంగస్, వైరల్ వంటి వ్యాధి నుంచి కోలుకున్న తర్వాత టూత్ బ్రష్ మార్చుకోవడం చాలా ముఖ్యం. అంటే, ఇంట్లో ఎవరైనా వైరల్ ఇన్ఫెక్షన్, స్కిన్ ఇన్ఫెక్షన్, మరేదైనా ఇన్ఫెక్షన్ బారిన పడిన తర్వాత కోలుకుంటే.. అతను తన టూత్ బ్రష్‌ను మార్చుకోవాలి. మీ ఇంట్లోని వ్యక్తులు అదే వాష్‌రూమ్‌ని ఉపయోగిస్తుంటే.. మీ టూత్ బ్రష్‌ని మార్చడం తప్పనిసరి అవుతుంది. ఎందుకంటే ఇది ఇంట్లోని ఇతర సభ్యులకు కూడా ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది.

**పెరుగుతున్న కరోనా సమయంలో..** కరోనా నుంచి కోలుకున్న తర్వాత మీ టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, టవల్, పరిశుభ్రతకు సంబంధించిన అన్ని వస్తువులను మార్చాలి, లేకపోతే వాటి సహాయంతో కరోనా వంటి భయంకరమైన వైరస్ అని ఆరోగ్య నిపుణుడు అలాంటి హెచ్చరిక జారీ చేశారు. వ్యాప్తి చెందుతుంది. మళ్లీ దాడి చేయవచ్చు.

# నిమ్మకాయ నీళ్లు రోజూ తాగితే.. ప్రమాదమా..?



ఎండాకాలం కావడంతో ఎండలు మండిపోతున్నాయి. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగడం చాలా ముఖ్యం. వేడి నుంచి ఉపశమనం కోసం ఎక్కువ మంది నిమ్మరసం తాగుతుంటారు. వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరచడానికి నిమ్మరసం ఉత్తమం. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి బూస్ట్ ఇస్తాయి. కొంతమంది ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగుతుంటారు. ఇలా రోజూ తాగడం వల్ల టాక్సిన్స్‌ని తొలగించి శరీరం శుభ్రపడుతుంది. లెమన్ వాటర్ తాగడం చర్మ సంరక్షణకు కూడా మంచిది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే అమృతం కూడా అతిగా తాగితే విషంగా మారుతుందనే సామెత మేరకు.. లెమన్ వాటర్ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని అంటున్నారు.

నిమ్మరసం నీరు జీర్ణక్రియకు సహాయపడుతుంది. దీన్ని రోజూ ఖాళీ కడుపుతో కొద్దిగా తేనె కలిపి తాగొచ్చు. కానీ దీన్ని ఎక్కువగా తాగడం వల్ల రోజంతా పొట్ట లైనింగ్ చికాకు కలిగిస్తుంది. ఇది జీర్ణక్రియను కూడా నెమ్మదిస్తుంది. ఆ తరువాత గుండెల్లో మంట, కడుపు నొప్పి, వికారం, అపానవాయువుకు కారణమవుతుంది. నిమ్మకాయలో ఆమ్లత్వం ఎక్కువగా ఉండటం వల్ల అల్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. రోజూ లెమన్ వాటర్ తాగడం వల్ల టాక్సిన్స్ తొలగిపోయి శరీరం శుభ్రపడుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కానీ ఇది అతి మూత్రవిసర్జనకు దారితీస్తుంది.. దీనివల్ల మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్రవిసర్జన సమయంలో నీటితో పాటు ఎలక్ట్రోలైట్స్ శరీరం నుండి విసర్జించబడతాయి. ఇది అప్పుడు డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. దీంతో అలసట, పొడి పెదవులు, అధిక దాహం కూడా కలిగిస్తుంది.

నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల తీవ్రమైన తలనొప్పి , మైగ్రేన్‌లు వస్తాయి.

నిమ్మకాయ ఆమ్లంగా ఉంటుంది. కాబట్టి, నిమ్మకాయ నీటిని అధికంగా తీసుకోవడం వల్ల దంతక్షయం ఏర్పడుతుంది. ఇది దంతాల ఎనామిల్ కుళ్ళిపోవడానికి కూడా కారణమవుతుంది.

నిమ్మకాయను ఎక్కువగా ఉపయోగించడం వల్ల జుట్టు రాలిపోతుంది. దీంతో వెంట్రుకల కుదుళ్లు పొడిబారిపోతాయి. జుట్టు విరిగిపోయే అవకాశం కూడా ఉంది.

కొందరికి బుగ్గల లోపలి భాగంలో, నాలుక కింద పుండ్లు వస్తాయి. మీరు గమనించారా? నిమ్మరసం ఎక్కువగా తాగితే ఈ పుండ్లు రావడానికి కారణం అదే. నిమ్మరసం ఆమ్లంగా ఉంటుంది. కాబట్టి, దానిని ఎక్కువగా తాగడం వల్ల విటమిన్ లోపం, అల్సర్లు వస్తాయి. అల్సర్ ఉన్నవారు లెమన్ వాటర్ తీసుకోవడం తగ్గించాలి. లేని పక్షంలో వ్యాధి తీవ్రమవుతుంది.

# జాబ్ మేళాలో 103 మంది ఎంపిక



పార్వతీపురం/సాలూరు, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం సాలూరు వై.టి.సిలో జరిగిన మేగా జాబ్ మేళాలో సుమారు 384 మంది హాజరయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయి కుమార్ తెలిపారు. అందులో సుమారు 103 మంది ఇంటర్వ్యూ లలో ఎంపిక అయ్యారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ శ్రీమతి ఈశ్వరమ్మ, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రవీంద్ర, సీడాప్ ప్లేస్ మెంట్ అధికారి సురేష్, వై టి సి మేనేజర్ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో.. రద్దీ వేళల్లో రాయితీ రద్దు



నగరవాసులకు హైదరాబాద్ మెట్రో రాయితీల్లో కోత విధించనుంది. ఏప్రిల్ 1 నుంచి మెట్రో రాయితీల్లో కోత విధించనున్నట్లు మెట్రో అధికారులు వెల్లడించారు. రద్దీ వేళల్లో డిస్కౌంట్‌ను పూర్తిగా ఎత్తివేయనున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకూ... రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకూ మాత్రమే రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. మెట్రో కార్డు, క్యూఆర్ కోడ్‌పై ఇప్పటి వరకు ప్రయాణ ఛార్జీల్లో 10శాతం డిస్కౌంట్ ఉండేది.

అదేవిధంగా సూపర్ సేవర్ హాలీడే కార్డ్ ఛార్జీని భారీగా పెంచనున్నట్లు మెట్రో అధికారులు ప్రకటించారు. సెలవు రోజుల్లో ప్రయాణించే హాలిడే కార్డు రూ.59గా ఉన్న ధరను రూ.99కి పెంచనున్నారు. గతంలో రూ.59లతో కార్డు తీసుకున్న వారు... సూపర్ సేవర్ రూ.99 రీఛార్జ్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. కానీ, కొత్తగా తీసుకునే వారు మాత్రం రూ.100 చెల్లించాలని చెప్పారు. అలాగే కాంటాక్ట్ లెస్ స్మార్ట్ కార్డుల ధరను భారీగా పెంచనున్నారు.

# గిరిజన సంఘం తిరుగుబాటుతో ఎరుపెక్కిన మన్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా మొత్తం ఎరుపెక్కింది. అధికార వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకున్న ఎస్టీల జాబితాలోకి బోయ, వాల్మీకిలను చేర్చడాన్ని నిరశిస్తూ చేపట్టిన మన్యం బంద్ లో గిరిజనులంతా ఏకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి బాబూరావు నాయుడు, అరకు పార్లమెంట్ నజసేన కన్వీనర్ వంపురు గంగులయ్యలతోపాటు గిరిజన సంఘం నేతలు రోడ్డెక్కారు. పాడేరు ఐటిడిఏ పీఓ వాహనాన్ని అడ్డుకొని రోడ్డుపై బైటాయించారు. ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల బ్రతుకులు అంధకారం అయ్యే ప్రమాదంలో పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వెళితే గిరిజనులంతా ఏకమై మరింతా పోరాటం చేస్తామని హెచ్చరించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యభారత దేశంలో గిరిజనుల అభివృద్ధికి బీటలు పడలేదుని నేడు మా మనుగడ ప్రశ్నార్ధకం చేశారని దుయ్యబట్టారు.

# తెలుగుదేశం ఎమ్మెల్సీలను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు చాంబర్ లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎన్నికైన వేపాడ చిరంజీవి రావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం శాసనమండలి కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ చిరంజీవి రావుకు శాసనసభ్యుల నుంచి ఎన్నికైన పంచుమర్తి అనురాధ ఇరువురికి పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘువర్మ తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజవర్గ ఇన్చార్జ్ పి వి జి కుమార్ చోడవరం నియోజవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు అనకాపల్లి పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు విశ్రాంతి ఉపాధ్యాయులు బుద్ధ కాశీ విశ్వనాథం కాండ్రేగుల సత్యనారాయణ ఇరువురు ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. బి/ఇ.ఇజిఎస్/17/2022-23 తేది. 29.03.2023 PUB/0326

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనులకు ఎదురుగా సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

1. బి/ఇ.29/I/ఇజిఎస్/32/22-23. పని పేరు : అమృత్‌భారత్ స్టేషన్ పథకం క్రింద విజయవాడ డివిజన్ యందు 15 ఎస్కలేటర్లు కొరకు విద్యుత్ సరఫరా ఏర్పాటు. పూర్తి చేయు కాలము:- 09 నెలలు. టెండరు విలువ (రూ):- 21065375/- ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ.): 255300/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేది : 09.04.2023

2. బి/ఇ.29/I/ఇజిఎస్/33/22-23. పని పేరు : విజయవాడ డివిజన్ : అమృత్‌భారత్ స్టేషన్ పథకం క్రింద విజయవాడ డివిజన్ యందు 22 లిఫ్టల కొరకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. పూర్తి చేయు కాలము:- 09 నెలలు. టెండరు విలువ (రూ):- 15833730/- ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ.): 229200/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేది : 18.04.2023

3. బి/ఇ.29/I/ఇజిఎస్/34/22-23. పని పేరు : విజయవాడ డివిజన్ : భారతీయరైల్వేల అమృత్‌భారత్ స్టేషన్ పథకం క్రింద ఒంగోలు, సింగరాయ కొండ బాపట్ల మరియు చీరాల (04 స్టేషన్ల వద్ద స్టేషన్లు అభివృద్ధి నిమిత్తం విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. పూర్తి చేయు కాలము:- 09 నెలలు. టెండరు విలువ (రూ):- 78500640/- ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ.): 542500/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేది : 20.04.2023

4. బి/ఇ.29/I/ఇజిఎస్/35/22-23. పని పేరు : విజయవాడ డివిజన్ : భారతీయరైల్వేల అమృత్‌భారత్ స్టేషన్ పథకం క్రింద ఏలూరు, భీమవరం టౌన్, రాయనపాడు నిడదవోలు మరియు సామర్లకోట స్టేషన్ల వద్ద (5 స్టేషన్లు) స్టేషన్లు అభివృద్ధి నిమిత్తం విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. పూర్తి చేయు కాలము:- 09 నెలలు. టెండరు విలువ (రూ):- 98125800/- ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ.): 640600/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేది : 20.04.2023

5. బి/ఇ.29/I/ఇజిఎస్/36/22-23. పని పేరు : విజయవాడ డివిజన్: భారతీయరైల్వేల అమృత్‌భారత్ స్టేషన్ పథకం క్రింద కాకినాడ టౌన్, అనకాపల్లి, యలమంచిలి, తుని మరియు అనపర్తి (5 స్టేషన్లు) స్టేషన్లు అభివృద్ధి నిమిత్తం విద్యుత్ సరఫరా ఏర్పాట్లు. పూర్తి చేయు కాలము:- 09 నెలలు. టెండరు విలువ (రూ):- 98125800/- ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ (రూ.): 640600/- టెండరు డాక్యుమెంట్ వెల: లేదు మూసివేయు తేది : 20.04.2023

1) శెక్షాపిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏదైనా సవరణలు/ మార్పులు చేయబడేవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ

ఇ-టెండరు నోటీస్ నెం. ఇఎల్ఎస్/బిజెడ్ఎ-ఇటిఎస్-14-2022-23 తేది. 29.03.2023 PUB/0327

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 20.04.2023 గం. 15.00 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం.:- 1., టెండరు నెం.: బి/ఇ.221/ టిఆర్ఎస్/ఆర్‌పి/481 ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్-బిజెడ్ఎ - ఇటిఎస్-14-2022-23 తేది. 29.03.2023. పని వివరణ:- పని పేరు : విజయవాడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ ఆఫ్ ఎలక్ట్రిక్ లోకోషెడ్ వద్ద 3900 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్లు సంపూర్ణ మరమ్మత్తులు మరియు రిహాబిలిటేషన్ చేయుట. పూర్తి చేయు కాలము:- 12 నెలలు. టెండరు విలువ:- 3443737.96. ధరావత్తు/ 68.900. టెండరు డాక్యుమెంట్ వెల: 0 టెండరు మూసివేయు తేదీ మరియు సమయం: 20.04.2023 గం. 15.00లకు.

1) శెక్షాపిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏదైనా సవరణలు/ మార్పులు చేయబడేవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్సైట్ www.ireps.gov.in సందర్శించవలసిందిగా సూచించడమైనది

ఎస్ఆర్. డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (టిఆర్ఎస్) ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ
A0450

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

# అన్నీ సహజ మరణాలే : జిల్లా కలక్టర్



పాడేరు, (విశాఖ సమాచారమ్): పెదబయలు మండలం కుంతర్ల పంచాయతి కిండలం గ్రామంలో ఇటీవల జరిగిన మరణాలన్నీ సహజ మరణాలేనని డాక్టర్లు ధృవీకరించినందున ఆ గ్రామంలోని ప్రజలెవ్వరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ విజ్ఞప్తి చేసారు. ఐనప్పటికీ గత మూడు రోజులుగా గ్రామంలో ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నామని, ఇంటింటి సర్వే నిర్వహించటం జరుగుతోందని, ఈ రోజు శుక్రవారం కెజిహెచ్ నుండి కూడా ప్రత్యేక వైద్య బృందాలు ఆ గ్రామానికి చేరుకొని పర్యవేక్షిస్తారని కలక్టర్ వివరించారు. ఎవరికీ ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవటం జరుగుతోందని, ప్రజలు కూడా వైద్య సిబ్బందికి సహకరించి వారు సూచించిన మందులు వాడటంతో పాటు పొగాకు, తంబాకు, ఖైనీ లాంటివి నమలటం, మద్యం సేవించటం మానుకుని ఆరోగ్యంగా జీవించటానికి అలవాటు పడాలని కలక్టర్ సూచించారు.

మరణించిన వారిలో ఒకరికి 73 సవత్సరాలని, ఆయన కార్డియో మెగాలి వల్ల మరణించారని పెదబయలు మెడికల్ అధికారి డా. సింధూర తెలిపారు. మరొకరు ఈ నెల 26 నుండి రక్త విరోచనాలుతో భాద పడుతున్నప్పటికీ నాటు వైద్యాన్ని ఆశ్రయించారని, వారికి శ్వాస 18 శాతంకు పడిపోయిందని, పరీక్షించగా సిఓపిడి తో మరణించినట్లు గుర్తించటం జరిగిందన్నారు. అదేవిధంగా మరో వ్యక్తికి ఆరోగ్యం బాగులేనందున ఆరోగ్య సహాయకులు తనని ఆసుపత్రికి తీసుకు వెళ్ళటానికి శత విధాలా ప్రయత్నించినప్పటికీ రాలేదని, అతనికి ఫిట్స్ వచ్చి హెమరేజిక్ స్ట్రోక్ తో ఇంటి వద్దనే మరణించారని ఆమె తెలిపారు. మరో వ్యక్తి హైపర్ టెన్సన్ తో భాద పడుతున్నారని, వారిని గుర్తించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మరణించటం జరిగిందని డా. సింధూర వివరించారు. ఈ నెల 28 వ తేదీన గ్రామంలో ప్రత్యేక వైద్య శిభిరం వహిస్తున్న సందర్భంలో ఒక మహిళ హైపర టెన్సన్ తో భాద పడుతున్నట్లు గుర్తించి చికిత్స అందించాలని ప్రయత్నించినా ఆమె నాటు వైద్యున్ని ఆశ్రయించి అక్కడ చికిత్స తీసుకుందని, ఐనప్పటికీ ఆమె బంధువులతో మాటాడి చికిత్స అందించటానికి ప్రయత్నించగా వైద్య శిభిరానికి తీసుకు వస్తామని చెప్పి తీసుకు రాకుండా ముంచంగుపుట్టు సామాజిక ఆసుపత్రికి తరలించారని, అక్కడి నుండి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించటం జరిగిందని, ఐనప్పటికీ ఆమె న్యూమో నైటిస్ తో మరణించిందని తెలిపారు. మరో వ్యక్తి చెట్టు ఎక్కి చెట్టు మీద నుండి కింద పడిపోవటంతో మృతి చెందారని ఆమె తెలిపారు.

ఎనిమిది నెలల చిన్నారి రెండు రోజులుగా నోటికి ఎటువంటి ద్రవ పదార్ధాలు తీసుకో లేదని, తల్లిపాలు కూడా తీసుకోలేక పోవటం వల్ల ఫిట్స్ రావటంతో పాటు హైపో గ్లాసిమియా తో మరణించినట్లు తెలిపారు.

# 7.68 ఎకరాలలో పార్కు ఎర్ర చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్: అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీకి మహర్దశ పట్టనుంది. ఈ గ్రామంలో ఉన్న ఎర్ర చెరువు, దాని పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో అందమైన ఉద్యానవనం (పార్క్), వాకింగ్ ట్రాక్, 40 అడుగుల రాబోతోంది. చాలాకాలంగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో సుందరీకరించి అనకాపల్లి, కొత్తూరు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మంత్రి అమర్నాథ్ కానుకగా ఇవ్వనున్నారు. ఈ నిర్మాణాలకు సంబంధించి మంత్రి అమర్నాథ్ భూమి పూజ చేశారు. అనంతరం ఎర్ర చెరువు చుట్టుపక్కల ప్రాంతాన్ని మంత్రి గుడివాడ అమర్నాథ్, కలెక్టర్ రవి పటాన్ శెట్టి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బీశెట్టి వరహా సత్యవతి తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎర్రచెరువును శుభ్రపరిచి దాని చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ చెరువును సుందరకరించడంతో పాటు, ప్రజలకు ఆహ్లాదం కలిగించే విధంగా తీర్చిదిద్దనున్నామినీ చెప్పారు. జడ్పీ వైస్ చైర్మన్ బీసెట్టి వరాహ సత్యవతి పూర్తి సహాయ సహకారాలతో, లారస్ ల్యాబ్స్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. చెరువుకి ఆనుకుని ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించి ఆస్థానంలో అందమైన పార్కును నిర్మించనున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. 7.68 ఎకరాల స్థలంలో ఉన్న ఈ ప్రదేశాన్ని స్థానిక ప్రజలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన చెప్పారు. మూడు నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తామని అమర్నాథ్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, అనకాపల్లి వైస్సార్సీపీ మండల పార్టీ కార్యదర్శి భీశెట్టి జగన్, జిల్లాపరిషత్ కో ఆప్షన్ మెంబర్ జోసెఫ్ , అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, లారస్ ల్యాబ్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన్యం జిల్లా కేంద్రంలో జరగనున్న అమ్మవారి పండగను ప్రభుత్వ పరంగా నిర్వహించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లో జరగనున్న అమ్మవారి పండగను ప్రభుత్వ పరంగా జరపాలని కోరుతూ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం - ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు హామీ ఇచ్చారు.పార్వతీపురం పురపాలక సంఘం ప్రధాన సభ్యురాలు శ్రీమతి బోను గౌరీశ్వర అధ్యక్షతన జరిగిన పూలపాలక సంఘం సాధారణ సర్వ సభ్య సమావేశం శుక్రవారం నాడు మున్సిపల్ సమావేశం మందిరంలో జరగగా అధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. పార్వతిపురం పట్టణ సమగ్ర అభివృద్ధిపై సాగిన కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టగా సభ్యుల ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు కాబడిన అనంతరం జిల్లా కేంద్రంలో అమ్మవారి పండుగను వచ్చే మే నెలాఖరిలో జరపనున్న సందర్భంగా ఈ పండుగను ప్రభుత్వ పరంగా నిర్వహించాలని కోరుతూ కౌన్సిల్ సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు పంపించడం జరిగినది. ఈ అంశంపై ఇప్పటికే ఎమ్మెల్యే సంబంధిత దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లా కేంద్రంలో మొట్ట మొదటి సారిగా నిర్వహించబడుతున్న అమ్మవారి పండుగను శెంబర పోలమాంబ పండగల, విజయనగరం పెద్దమ్మతల్లి పండగలలా నిర్వహించేందుకు ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. అలానే జిల్లా కేంద్రమైన పార్వతీపురం ప్రధాన రహదారి కూడల్లలో విద్యుత్ కాంతులతో కూడిన సౌకర్యాలు ఏర్పాటు చేసి సర్వంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారి యంత్రాంగ కృషి చేయడం అభినందనీయమైన విషయమని సభ్యులు కొనియాడారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వం మరోసారి క్రైస్తవులను మోసం చేసే ప్రయత్నం : ఊరుకూటి డేవిడ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగన్ రెడ్డి దళిత క్రైస్తవుల పై సరికొత్త మోసంకు తెరలేపారని విశాఖ పార్లమెంటరీ క్రిష్టియన్ అధ్యక్షులు ఊరుకూటి డేవిడ్ ఆరోపించారు.

తేదీ 31-03-2023 శుక్రవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో విశాఖ పార్లమెంటు క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ఊరుకూటి డేవిడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ అంశంపై ఒక్క మాట కూడా మాట్లాడని జగన్ మధ్యంతర ఎన్నికలని వస్తున్నటువంటి నేపథ్యంలో ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవల్లో జగన్ రెడ్డి చేస్తున్న మోసాలను, కుట్రలను,దాడులను పసిగట్టారని గమనించి హడావిడిగా దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేయించడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి పంపించామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. ఇదే తీర్మానాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో 2008 అప్పుడున్నటువంటి రాజశేఖర్ రెడ్డిగారు ప్రభుత్వంలో ఇదే తీర్మానం చేసి పంపించారు ఏమైంది మరి?. అంటే దీనిని బట్టి అర్థమయింది ఏంటంటే రాజశేఖర్ రెడ్డి వారి తనయుడు జగన్ రెడ్డి క్రైస్తవులని చెప్పుకుంటూ క్రైస్తవులను క్రైస్తవ మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు ఇది కాదంటారా?. ఎంత విచిత్రమంటే మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి చట్టాల పైన ఎంత అవగాహన ఉందో వీటి బట్టి తెలిసిపోతుందన్నారు.

1996 నుండి ,1998లో జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక దళిత క్రైస్తవులకి ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేయాలి అని చెప్పింది.

2005 మార్చ్ నెల జస్టిస్ రాజేందర్ సచిర్ కమిషన్ నివేదిక

ఎస్సీ వర్గాలలో వారి స్థితి గతులు వారి జీవన విధానాన్ని ఆధారంగా చేసుకుని దళిత క్రైస్తవులకి ఎస్సీ రిజర్వేషన్ వర్తింపచేయాలని చెప్పిన మాట వాస్తవము కాదా?.

2007 రంగనాథం మిశ్రా కమిషన్ నివేదిక

దళిత క్రైస్తవులకు SC రిజర్వేషన్ ఫలాలు అందించాలంటూ సిఫార్సు చేస్తూ ఇచ్చిన నివేదిక ఈ ప్రభుత్వానికి తెలియదా?.

అయితే ఈ ఏడాది జనవరి 19న కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి పైన పేర్కొనబడినటువంటి రంగనాథ్ మిశ్రా కమిషన్ తిరస్కరించింది. అయితే ఈ అంశంపై తాము జస్టిస్ కేజీ బాలకృష్ణ కమిషన్ నేతృత్వంలో గత ఏడాది ఏర్పాటు చేసిందని వారు రెండు సంవత్సరాలలో నివేదిక ఇస్తామని తెలిపింది. ఇదంతా పక్కనపెట్టి హడావిడిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల పై ప్రేమ ఉన్నట్లుగా నటిస్తూ హడావిడిగా బిల్ పాస్ చేసి చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది.

ఆర్టికల్ 25 :ఏం చెప్తుంది అంటే, ఒక వ్యక్తి ఏ మతనైన ఆచరించవచ్చు, స్వీకరించవచ్చు ఆ మతాన్ని ప్రకటించుకోవచ్చు, అయితే తనకు ఉన్నటువంటి మతం మారుతుంది కానీ, నేపథ్యానికి సంబంధించిన కులం మటుకు మారదు అని కొన్ని కమిషన్స్ నివేదిక ఇవ్వడం జరిగింది

నిజంగా దళిత క్రైస్తవులపై ఈ జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే చట్టాలను రూపొందించే శాసనసభలో ఆర్టికల్ 25 ద్వారా అమాండ్మెంట్ చేసి ఈ రాష్ట్రలో వున్న దళిత క్రైస్తవులకు న్యాయం చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని లేనిపక్షంలో ఒక క్రైస్తవుల ద్రోహి గా నిలబడతారని అన్నారు.

ఈ సమావేశంలో పార్లమెంటు లీగల్ సెల్ ప్రదాన కార్యదర్శి పతివాడ వెంకట గిరిధర్, రాష్ట్ర క్రిష్టియన్ ఉపాధ్యక్షులు వి ఉమా శంకర్ చౌదరి, బల్లవరపు చిన్ని, పాత్రపల్లి రాజ్ కుమార్, జి పి ఆంథోని, పి కైలాష్, పాత్రపల్లి కృష్ణంరాజు, తిమోతి, ఎస్ సొలమన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎం వి డి ఎం హై స్కూల్ కు వేదాంత గ్రూప్ 100 బెంచీలు వితరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ స్కూల్లో మౌలిక వసతుల కల్పనలో వేదాంత గ్రూపు సహకారం ఎనలేనిదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె నాల్గవ జోన్ పరిధిలోని కురుపాం మార్కెట్ నందు ఎం వి డి ఎం హైస్కూల కు వేదాంత గ్రూప్ సీఈఓ సతీష్, మేయర్ చేతులుమీద100 బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు మహమ్మద్ సాదిక్ విన్నపం మేరకు ఎం వి డి ఎం హైస్కూల్లో వేదాంత గ్రూప్ సీఈవో సతీష్ పిల్లలు కూర్చునేందుకు 100 బెంచీలను అందించడం ఎంతో సంతోషమని వారిని అభినందించారు. అంతేకాకుండా వేదాంత గ్రూప్ గతంలో చాలా పాఠశాలకు ఆర్ ఓ ప్లాంట్లు అందించిందని, అలాగే వేదాంత గ్రూప్ సీఈఓ చుట్టూ ప్రక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువులలో టాప్-3 ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందించేందుకు ముందుకు వచ్చారని ఈ సందర్భంగా వారి సహృదయాని ఆమె అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు కింద అనేక పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని, విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు వారికి 15 రకాల పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, ఇటీవల పౌష్టికాహారంలో భాగంగా రాగి జావా కూడా మెనూలో చేర్చి అందిస్తున్నారని, ముఖ్యంగా విద్యార్థుల కొరకు పుస్తకాలు, బ్యాగులు, బట్టలు, బూట్లు, అందించడంతోపాటు స్కూల్లో త్రాగునీరు పారిశుద్ధ్యం మరుగుదొడ్లు కల్పన వంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్రవంతి పౌండర్ శిరిన్ రహమాన్ ప్రధానోపాధ్యాయురాలు శేషు కుమారి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్ వర్క్‌షాప్‌కు హాజరైన ఏయూ ఆచార్యుడు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగం ఆచార్యుడు డాక్టర్ ఎస్.శ్రీనివాస రావు చంద్రయాన్ 3 డేటా అనాలసిస్ అండ్ ట్రైనింగ్ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఇస్రో ప్రధాన కార్యాలయంలోని ఇండియన్ స్పేస్ సైన్స్ డేటా సెంటర్(ఐఎస్ఎస్‌డిసి)లో నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ సదస్సులో 50 మంది శాస్త్రవేత్తలు, పరిశోధకులు, నిపుణులు హాజరయ్యారు. వీరిలో ఒకరిగా ఏయూ ఆచార్యుడు డాక్టర్ ఎస్.శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావును ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక సదస్సులో భాగం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నవ్ పట్టుదల మరియు కృషి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భువనేశ్వర్ కు చెందిన ఆర్నవ్ సాహు అనే విద్యార్థి ఆఫ్రికా దేశం నుండి ఇండియాకు తిరిగి వచ్చాడు. అతను అక్కడ చదుకున్న పాఠ్యాంశాలు కలిగిన పాఠశాల కోసం విశాఖపట్నం లో అన్వేషణ సాగించి, ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు, చిట్టచివరకు అతను 2017లో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం కనుగొని గ్రేడు-7 లో చేరటంతో అతని భవిష్యత్తు మారింది. ఆంధ్రప్రదేశ్ లో ఇంటర్నేషనల్ బాకలారియేట్ డిప్లొమా ప్రోగ్రామ్ నిర్వహణలో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, ఉత్తమ విద్యా సంస్థ. ఆర్నవ్ ప్రస్తుతం IB డిప్లమా ప్రొగ్రాం స్కూల్, నందు అభ్యసిస్తున్నాడు.

2017 లో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం నందు చేరిన ఆర్నవ్ గత 7 సంవత్సరాలుగా విద్యా రంగం లోను మరియు క్రీడా రంగం లోను రాణిస్తూ తోటి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తున్నాడు. ఆర్నవ్ పాఠశాల నందలి చక్కని వాతావరణం , పోటీతత్వం మరియు మద్దతుతో త్వరితంగా అభివృద్ధి పథం దిశగా తన ప్రయాణం సాగిస్తూ, మంచి టెన్నిస్ క్రీడాకారునిగా రాష్ట్ర స్థాయిలో అనేక టోర్నమెంట్స్ నందు పాల్గొని అనేక పతకాలను సాధించి ఉత్తమ విద్యార్థిగా పాఠశాలలో కొనసాగుతున్నాడు.

ఆర్నవ్ మాకున్న అత్యుత్తమ విద్యార్థులలో ఒకరు. అతని వ్యక్తిత్వం, స్నేహపూర్వక స్వభావం, హద్దులు లేని ఉత్సాహం, సాధించాలనే పట్టుదల, గొప్ప ఆలొచనలు, తన అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి భయపడని స్వభావం, మంచి క్రీడాస్ఫూర్తి మరియు తనతోపాటు తోటి వారందరు చదుకునేలాగా ప్రేరెపించటం అతనిలోని సహజ గుణాలు అంటారు IBDP కోఆర్డినేటర్, పల్లవి మిత్రా.

ఆర్నవ్ లోని అద్భుతమైన అంకితభావం, కష్టపడితే ఏదైన సాధించ వచ్చును అనే అతని పట్టుదల క్రీడారంగంలో రాణించ టానికి ఎంతో దోహదమైంది, అంతేకాక స్కూల్ లోని ఒక హౌస్ కెప్టెన్ గా అతను ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు , నైపుణ్యతలు అతన్ని ఉత్తమ విద్యార్థిగా నిలబెట్టటమే కాక, కింగ్స్ కాలేజ లండన్, ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, క్వీన్స్ మేరీ యూనివర్సిటీ లండన్, పర్డ్యూ యూనివర్సిటీ, మరియు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాన్ డిగో వంటి ప్రముఖ యూనివర్సిటీలు అతనికి విద్యా సంబంధిత ఆఫర్లు అందిస్తున్నాయని ఇదంతా అతనిలోని క్రమశిక్షణ, నైపుణ్యతలు, ఉత్సాహం మరియు నాయకత్వ లక్షణాలు వలనే సాధ్యపడిందని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, ప్రిన్సిపాల్, శైలా భమిడిపాటి చెప్పారు.

IB డిప్లొమా ప్రోగ్రాం అభ్యాసం లో అనేక సవాళ్ళు ఉన్నప్పటికి ఆర్నవ్ దానినే ఎంపిక చేసుకుని ఒక మంచి పనిచేసాడు. అదే అతనికి అనేక కఠినమైన సవాళ్ళను ఎదుర్కొవటానికి, క్రమశిక్షణతో మెలగటానికి, ఫలితం కోసం శ్రమించటం, వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో సహాయపడింది. ఇదే విషయాన్ని ఆర్నవ్ కూడ ధృవీకరించారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లోని IB డిప్లొమా ప్రోగ్రాం నన్ను అనేక అంశాలలొ ప్రోత్సహించింది, విభిన్న సవాళ్ళను ఎదుర్కొనే స్థాయికి నన్ను ఎదిగేలా చేసింది, శ్రమించటంలో సంతోషాన్ని అందించింది అంటాడు ఆర్నవ్.

అంకిత భావంతో కష్టపడితే ఏమైన సాధించ వచ్చును అనటానికి ఆర్నవ్ ఎంచుకున్న మార్గం ఒక ఆదర్శనీయమైన ఉదాహరణ. ఆ విషయం ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిగా ఆర్నవ్ నిరూపించాడు. చక్కని వాతావరణం, సరియైన మద్దతు మరియు మంచి సంకల్పం ఉంటే విద్యార్థులు తమ



సామర్థ్యతను వెలికి తీసి తమ కలలను సాకారం చేసుకోవచ్చును. ఆర్నవ్ నడచిన విజయబాట తమలోని విశాసాన్ని వెన్నుతట్టి ఉత్తమ కీర్తి ప్రతిష్టల దిశగా సాగేలా ప్రేరెపిస్తుందని ఆశిస్తున్నము.

**ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి :** నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ 32 దేశాలలో 81 పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రపంచపు ప్రసిద్ధ పాఠశాల నిర్వహణా సంస్థలో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం ఒక భాగం. ఆంధ్రప్రదేశ్ & విశాఖపట్నంలో అంతర్జాతీయ డే-కమ్-బోర్డింగ్ స్కూల్ గా నెంబరు-1 ర్యాంక్ భారతదేశంలో నెంబరు-2 ర్యాంక్ స్థిరంగా కలిగి ఉన్నది. ఫోర్బ్స్ & ఫార్చ్యూన్ మ్యాగజైన్ నందు గ్రేట్ ఇండియన్ స్కూల్స్ ఆఫ్-2018 పేరిట ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, గురించి ప్రచురితమైనది.

# శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (రైతు సంఘం బ్యాంక్) శుక్రవారం సంఘం ఆవరణలో సర్వసభ సమావేశం సంఘ అధ్యక్షులు కాండ్రేగుల కృష్ణ అప్పారావు అధ్యక్షతన జరిగింది. ముందుగా వివి రమణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల కృష్ణ అప్పారావు మాట్లాడుతూ. గౌరీ పిఏసిఎస్ ను 1997 98 సంవత్సరంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సహకారంతో జన్మభూమి నిధులతో అప్పటి సంఘం అధ్యక్షుడు కొణతాల నూకరాజు పర్యవేక్షణలో సంఘానికి సొంత భవనం నిర్మాణం జరిగింది. సంఘం స్థాపించిన నాటి నుండి సంఘ అధ్యక్షులు, మెంబర్లు, సిబ్బంది సహాయ సహకారాలతో రైతులకు సేవలు అందిస్తూ అభివృద్ధి భాటలో నడుస్తుందని ఆయన తెలియజేశారు. బ్యాంకు భవనం ఆధునీకరణ చేసినప్పటికీ, ఇంకా అభివృద్ధి చేయవలసింది ఉందని సంఘ సభ్యులకు ఆయన వివరించారు, సంఘం భవనం అభివృద్ధి చేసేందుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం రైతులకు ఇస్తున్న లాం డ్ మార్టి గేజ్ రుణం ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచాలని రైతులందరూ వినియోగించుకోవాలని అధ్యక్షులు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి 2023 -24 వార్షిక అంచనా బడ్జెట్ చదివి వినిపించగా సభ్యులందరు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో. ప్రత్యేక ముఖ్య కార్యనిర్వహణ అధికారి బుద్ధ త్రిమూర్తి, సంఘం డైరెక్టర్లు మల్ల అప్పలనాయుడు (బుజ్జి), కర్రి మోతు నాయుడు,కార్యదర్శి పిఈవి ప్రసాద్ రావు, కొణతాల సూర్యారావు, సంఘ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

# టాప్ టెన్ లోఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) తన పరిశోధనా ఉత్పాదనకై ఎస్ సి ఇమాగో ర్యాంకింగ్ ఏజన్సీచే అగ్రస్థాయి 10 ప్రపంచ నేత్ర ఆరోగ్య సంస్థలలో ఓకటిగా ప్రకటించారు.

స్పెయిన్ కు చెందిన ఒక ప్రపంచ ర్యాంకింగ్ సంస్థ, ఎస్ సి ఇమాగో ర్యాంకింగ్ ఏజెన్సీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలను వారి పరిశోధనా ఉత్పాదన ఆధారంగా మూల్యాంకనం చేస్తుంది. పరిశోధన ప్రచురణల, ఆవిష్కరణల (పేటెంట్లు, పేటెంట్ సైటేషన్లు) పరిశోధనా ఉత్పాదన సామాజిక ప్రభావ (ప్రచురించిన పరిశోధన గురించి సామాజిక మాధ్యమంలో సంభాషణలు) నాణ్యత మరియు పరిమాణాన్ని మిళితం చేసి, ప్రమాణీకరించే ఒక 'మిశ్రమ సూచిక' నిర్మించడంద్వారా ర్యాంకింగ్ లెక్కించబడుతుంది.

వివిధ రకాల పరిశోధన మరియు వెబ్ అనలిటిక్స్ డేటాసెట్లనుండి డేటాను చూడటం ద్వారా ఈ మిశ్రమ విలువలు లెక్కించబడతాయి. గత సంవత్సరం ఎస్ సి ఇమాగో మొట్టమొదటిసారి సంస్థలను స్పెషాలిటీతో శ్రేణీకరించింది. ఆ జాబితాలో అగ్రస్థాయి పది సంస్థలలో కూడా ఎల్విపిఇఐ చేర్చబడింది. 2023 ర్యాంకింగులను రూపొందించడానికి వారు ఐదు సంవత్సరాల డేటాను పరిశీలించారు.ఈ జాబితాలో స్థానం పొందిన మొట్టమొదటి భారతీయ నేత్ర సంరక్షణా సంస్థ అవడం గర్వించదగ్గ విషయం. మరియు భారతీయ నేత్ర మరియు వైద్య పరిశోధనకు ఒక ముఖ్యమైన మైలురాయి," అన్నారు డా.గుళ్ళపల్లి ఎస్ రావు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యకులు.

"200 సంవత్సరాలకుపైగా చరిత్ర ఉన్న సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలతో గౌరవాన్ని ఎల్విపిఇఐ పంచుకోవడం మరియు ప్రపంచంలో అగ్రస్థాయి 10 సంస్థలలో చేరగలిగిన అతి పిన్న, స్వతంత్ర నేత్ర సంస్థ అవడం. మరొక ప్రత్యేక విజయం" అన్నారు డా ప్రశాంత్ గర్గ్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు.కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అందులో 50% సంరక్షణను, క్లిష్టతతో సంబంధంలేకుండా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నది.

# బివికె జూనియర్ కళాశాలకు రెండు కెంట్ వాటర్ ప్యూరిఫైయర్లను అందజేసిన రోటరీ క్లబ్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం విశాలాక్షి నగర్ B.V.K జూనియర్ కళాశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో రోటరీ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో రెండు కెంట్ వాటర్ ప్యూరిఫైయర్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్సార్సీపీ నాయకుడు ద్రోణంరాజ్ శ్రీవాత్సవ్ పాల్గొని ప్రారంభించారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్లు లలిత్ జైన్ గారు, రాథోడ్ గారు, ప్రెసిడెంట్ శ్రీనివాస్ గారు, సెక్రటరీ మహేష్ ట్యాంక్, PNB చీఫ్ మేనేజర్ ఉదయరెడ్డి, HDFC RM శ్రీరామ్ రెడ్డి గారు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట రామ్, క్లబ్ సభ్యులు తోట దుర్గారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పోషణకు టైలరింగ్ ఆర్థిక చేయూత

## జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కుటుంబ పోషణలో టైలరింగ్ ఆర్థిక చేయూతనిస్తుందని జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో 'రడీమేడ్ లోకంలో టైలర్ల ప్రాధాన్యత' అంశంపై శుక్రవారం జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. యువతను ఆకర్షించే నూతన డిజైన్లలో షర్టులు, జీన్స్ ఫ్యాంటులు, చుడీదార్లు, పంజాబీ డ్రెస్‌లు మార్కెట్‌లో దిగడంతో టైలర్లకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. మార్కెట్‌ను శాసిస్తున్నది రడీమేడ్ అని ఆదిశలో శ్రీగౌరీ గ్రంథాలయం కుట్టు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు.

ప్రధానవక్త, సీనియర్ జర్నలిస్ట్ వేగి రామచంద్రరావ్ మాట్లాడుతూ మనిషి కొలతలు, ఆహార్యం, బట్ట స్వభావంపై టైలర్లు అవగాహన కల్గి ఉండాలన్నారు. గతంలో చిన్న పిల్లల దుస్తులు మాత్రమే రడీమేడ్‌గా అందుబాటులో ఉండేవని ఇప్పుడు అన్ని వయసుల వారికి రెడీమేడ్ వస్త్రాలు లభిస్తుండడంతో ప్రస్తుతం టైలర్ల ప్రాధ్యాన్యత పెరిగిందన్నారు. ఎవరైనా సమాజంలో ఆకర్షణీయంగా కనిపించాలంటే దుస్తుల మీద ఆధారపడాల్సివ వస్తుందన్నారు. దుస్తులు బట్టి వ్యక్తులకు విలువ దక్కుతుందని అది టైలర్ల గొప్పతనమేనని అన్నారు. చిన్నతరహా నుంచి భారీ పరిశ్రమగా టైలరింగ్ అనుబంధ వ్యవస్థ విస్తరించడానికి ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తుందన్నారు. బెల్‌బాటమ్, స్కిన్ టైట్ ప్యాంట్లు, పొడవు కాలరుచొక్కాలు., షార్ట్ మోడల్ షర్టులు, రఫ్‌లుక్ డ్రెస్సులు, మోడల్ ఏదైనా, కుట్టు ఎలాగున్నా తమదైన శైలిలో దుస్తులు కుడుతున్న టైలర్లకు నిత్యం డిమాండ్ ఉంటుందని రామచంద్రరావ్ అన్నారు. ప్రస్తుత కాలంలో ఫ్యాషన్లు, మెళకువలు నేర్చినవారు మాత్రం టైలరింగ్ వృత్తిలో నిలదొక్కుకుంటారని కాబట్టి ఆదిశలో ఔత్సాహికులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వేగి రామచంద్రరావ్‌ను జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ, గ్రంథాలయం సభ్యులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, కోశాధికారి బీశెట్టి కృష్ణఅప్పారావు, ఉపాధ్యక్షులు కాండ్రేగుల జగ్గారావు, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, కర్రి హనుమంతరావు, కుట్టు మిషన్ శిక్షణ పొంతుతున్న ఔత్సాహికులు పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488